



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 21 | సంచిక : 20 వెల : 4 గురువారం 15 జనవరి 2026 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12




## భోగి-సంక్రాంతి-కనుమ శుభాకాంక్షలు

భోగి - వేడి, సంక్రాంతి - వెలుగు, కనుమ - సంప్రదాయం, మీకు మీ కుటుంబ సభ్యులకు భోగి-సంక్రాంతి-కనుమ శుభాకాంక్షలు... ఈ పండుగ మీ ఇంట వెలుగులు నింపాలని కోరుకుంటు... పాఠకులకు గమనిక :- సంక్రాంతి పండుగ సందర్భంగా ఈరోజు మా కార్యాలయానికి సెలవు.. కనుక రేపు అనగా శుక్రవారం పత్రిక వెలుబడవు. తిరిగి పునః ప్రారంభం శనివారం...

ఎడిటర్ :

## మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

- స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,14 :** పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. ఆయనే స్వయ ంగా పొంగల్ వండారు. ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు,

మిగతా2లో...

## మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలు

- ఇప్పుడే అభివృద్ధి దిశగా సాగుతున్నాయి
- జిల్లా పర్యటనలో పలు కార్యక్రమాలకు మంత్రుల శ్రీకారం



**మహబూబ్‌నగర్,జనవరి 14 :** మహబూబ్ నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలని.. ఇప్పుడు ఈ రెండు జిల్లాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి పర్యటించారు. ఈ సందర్భంగా భూత్పూర్‌లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం.. కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంత బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎక్కడా లేని

మిగతా2లో...



## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

- సిపిఐ మహాసభలకు రేవంత్ హాజరు

**ఖమ్మం,జనవరి 14 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్,

మిగతా2లో...

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- 29మంది మావోల లొంగుబాటు



**రాయపూర్,4 :**మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుధ్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుధ్రాపై రూ.2 లక్షల

మిగతా2లో...



## మహిళా ఐఎఎస్‌పై అసత్య కథనాలు

■ అందుకే చట్టప్రకారం విలేకర్ల అరెస్ట్ ■ విచారణకు రమ్మంటే పారిపోతే ఎలా..? ■ రాత్రికి రాత్రే ఫ్లైట్ టిక్కెట్ బుక్ చేసుకుని పరారీ ■ అందుకే ఇద్దరిని అరెస్ట్ చేశాం..వివరాలు త్వరలో వెల్లడిస్తాం ■ మీడియాతో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్,జనవరి 14 :** ఒక మహిళా ఐఏఎస్ అధికా రిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహా రంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు.

మిగతా2లో...

## ఇరాన్‌ను తక్షణమే వీడండి

- భారతీయులకు విదేశాంగశాఖ హెచ్చరిక



**న్యూఢిల్లీ,జనవరి 14 :** ఇరాన్‌లో కొనసాగు తున్న రాజకీయ అస్థిరత, హింసాత్మక నిరసనలు మరియు భద్రతా పరిస్థితుల దృష్ట్యా, భారత ప్రభుత్వం తన పౌరులకు ఒక హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌లోని అన్ని భారతీయ పౌరులు, విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారవేత్తలు లేదా పర్యాటకులు అందుబాటులో ఉన్న మార్గాలను ఉపయోగించి వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కోరింది. జనవరి 5న

మిగతా2లో...

## జర్నలిస్టుల అరెస్టు దారుణం

- విచారణ జరిగే లోపే అరెస్టులు ఎందుకు
- రేవంత్ రెడ్డిలో భయం నాటుకుందేమో..?
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి 14 :** తెలంగాణలో జర్నలిస్టుల అక్రమ అరెస్టుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రజాస్వామ్యపు నాలుగో స్తంభమైన జర్నలిజం పట్ల, జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అనైతికమని తెలిపారు. ఓ న్యూస్ రిపోర్ట్ విషయంలో తలెత్తిన వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన 8 మంది సభ్యుల స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ ఇంకా విచారణ జరుపుతూనే ఉందని.. ఇంతలోపే రాష్ట్ర ప్రభుత్వం దూకుడుగా వ్యవహరించి, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేసి, ఇంటి తలుపులు ధ్వంసం చేసి వారిని అరెస్టు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. విచారణ పూర్తయ్యాక, తప్పొప్పులు పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ.. ఇలా ముందుగానే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన సిట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

మిగతా2లో...



## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,జనవరి 14 :** సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమీ నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రా ంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు.జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా

మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి




వివరాలు 2లో

ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు

భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల వీక్షకులు

ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు

ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్భా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గినట్లైంది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావోయిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీనపడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చ్ 31 నాటికి నక్సలిజంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.

# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

**విజయవాడ,జనవరి 14:**తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తిలకించారు.కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

# ప్రయత్నాలు విఫలం అయినా..ప్రార్థనలు విఫలం కావు

**ఎక్స్‌లో డికె శివకుమార్ ఆసక్తికర పోస్ట్**

**కన్నడ రాజకీయాల్లో మరోమారు ఆసక్తికర చర్చ**



**బెంగళూరు,జనవరి 14 :** కర్ణాటకలో నాయకత్వ మార్పు జరుగనుందంటూ కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. 'ప్రయత్నాలు విఫలమైనప్పటికీ ప్రార్థనలు విఫలం కావు' అంటూ ఆయన చేసిన పోస్ట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని మైసూరులో మంగళవారంనాడు డీకే కలిశారు. ఈ నేపథ్యంలో ఆయన చేసిన తాజా పోస్ట్ ఆసక్తిని రేపుతోంది. శివకుమార్ పోస్ట్ కీలకమైన రాజకీయ సంకేతంగా రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడు తున్నారు. ముఖ్యమంత్రి కావాలనే తన ఆకాంక్షను డీకే శివకుమార్ చాలాకాలం క్రితమే వ్యక్తం చేశారు. అయితే దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమని సిద్ధరామయ్య చెబుతూ వస్తున్నారు.తమిళనాడు నుంచి రాహుల్ తిరిగి వస్తూ మైసూరు విమానాశ్రయంలో దిగినప్పుడు డీకే శివకుమార్, సిద్ధరామయ్యతో ఆయన వేర్వేరుగా కొద్దిసేపు ముచ్చటించారు. రాహుల్ తమిళనాడులోని నీలగిరి జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ఢిల్లీకి వెళ్తూ మైసూరులో ఆగారు. అయితే ముగ్గురు నేతలు మధ్య ఎలాంటి సంభాషణలు జరిగాయనేది మాత్రం బయటకు రాలేదు. గత నెలలో రాహుల్‌ను కలిసేందుకు శివకుమార్ ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. శివకుమార్ బుధవారంనాడు షేర్ చేసిన పోస్ట్ వెనుక ఉద్దేశం ఏమిటనేది ఆసక్తిక రంగా మారింది. డీకేను కొద్ది కాలం ఆగాల్సిందిగా రాహుల్ గాంధీ చెప్పి ఉండవచ్చని, దీనిపై సమగ్రంగా చర్చించేందుకు త్వరలోనే ఇద్దరినీ ఢిల్లీకి పిలుస్తానని రాహుల్ సూచించి ఉండవచ్చని చెబుతున్నారు. అయితే రాహుల్‌తో సంభాషణల్లో ఎలాంటి రాజకీయ ప్రస్తావన చోటు చేసుకోలేదని సిద్ధరామయ్య తెలిపారు. పార్టీలో ఎలాంటి అసమ్మతి లేదని, ఊహాగానాలన్నీ మీడియా సృష్టేనని అన్నారు. 2023 మేలో ఎన్నికల ఫలితాల అనంతరం సీఎం పోస్టు విషయంలో సిద్ధరామయ్య, డీకే మధ్య గట్టిపోటీ తలెత్తింది. అయితే అధిష్ఠానం డీకేకు నచ్చచెప్పి ఆయనను ఉప ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. అయితే రొటేషనల్ పద్ధతిలో సీఎం పదవిని పంచుకునేందుకు ఒక రాజీ ఫార్ములా అప్పట్లో కుదిరిందనే ప్రచారం జరుగుతోంది. ఆ ప్రకారం సిద్ధా రెండున్నరేళ్ల పాలన అనంతరం డీకే ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ ఒప్పందం జరిగినట్టు పార్టీ అధికారికంగా ఇంతవరకు

# ముర‌ుగున్ నివాసంలో పొంగల్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

# ఇరాన్‌ను తక్షణమే వీడండి

(మొదటి పేజీ తరువాయి)

భారత ప్రభుత్వం జారీ చేసిన సలహాకు ఈ సలహా పొడిగింపు అని రాయబార కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.. ఇరాన్‌లో నిరంతరం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా , వాణిజ్య విమానాలు సహా అందుబాటులో ఉన్న ఏదైనా రవాణా మార్గం ద్వారా భారతీయ పౌరులు ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించారు.ఇరాన్‌లో ఉన్న అన్ని భారతీయ పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి నిరసనలు లేదా రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండాలని మరియు పరిస్థితిపై తాజా పరిస్థితుల కోసం స్థానిక మీడియాను ఫాలో కావాలని భారత రాయబార కార్యాలయం తెలిపింది.. భారత పౌరులు తమ ప్రయాణ మరియు ఇమ్మిగ్రేషన్ పత్రాలన్నింటినీ పాస్‌పోర్ట్‌లు మరియు గుర్తింపు కార్డులు వంటివి ? ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని.. తక్షణమే అందుబాటులో ఉండాలని రాయబార కార్యాలయం కోరుతోంది. వారికి ఏదైనా సహాయం అవసరమైతే వెంటనే భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కూడా వారు కోరారు. ఇటీవలి ఇరాన్‌లో విస్తృత నిరసనలు, హింస మరియు భద్రతా చర్యలు జరిగాయి, దీనివల్ల విదేశీ పౌరుల భద్రత గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని అమెరికా బెదిరిస్తూనే ఉన్న విషయం విదితమే..

# జర్నలిస్టుల అరెస్టు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

నమ్మకం లేదా? లేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారా? అని నిలదీశారు.అక్రమంగా అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిట్‌తో విచారణ జరిపించాలి. అంతే తప్ప జర్నలిస్టులను బెదిరించే, భయపెట్టే చర్యలకు పాల్పడకూడదని డిమాండ్ చేశారు.

# శబరిమలలో మకర జ్యోతిని దర్శించుకున్న అయ్యప్ప భక్తులు



**శబరిమల,జనవరి 14 :**శబరిమలకు వెళ్లిన అయ్యప్ప భక్తులకు మకర జ్యోతి దర్శన మిచ్చింది. పోన్నాంబలమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది. ఈ సందర్భంగా హరిహ రక్షేత్రం శబరిమల 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనం కోసం భారీగా భక్తులు తరలివచ్చారు. ఆలయానికి ఈశాన్య దిశలో పర్వతశ్రేణుల నుంచి తళుక్కున మెరిసిన మకర జ్యోతిని దర్శించుకున్నారు.జ్యోతి దర్శనంతో వేలాది మంది భక్తులు పులకించిపోయారు. హరిహర సుతుడైన అయ్యప్పను స్మరిస్తూ స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషలతో శబరిగిరులు ప్రతిధ్వనించాయి. కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జ్యోతి దర్శనానికి ముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామివారికి అలంకరించారు. మూలమూర్తికి హారతినిచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ పొన్నాంబలంమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అయ్యప్ప భక్తులు శబరిమలకు భారీగా తరలివచ్చారు.

# 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.

# మహిళా ఐఏఎస్‌పై అసత్య కథనాలు

(మొదటి పేజీ తరువాయి)

మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలన్నారు. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. పిలిస్తే.. విచారణకు రావాలి కదా అంటూ.. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారని అన్నారు.అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం.త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుందని సజ్జన్నార్ అన్నారు. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే అవుతుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారని నిలదీసారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి. సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోందని సీపీ తెలిపారు.

# మమతా బెనర్జీకి ఎదురుదెబ్బ..

## - ఈడీకి వ్యతిరేక పిటిషన్ కొట్టివేత



**పశ్చిమ బెంగాల్,జనవరి 14 :** పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీకి, సీఎం మమతా బెనర్జీ (టీఎంసీ)కి మధ్య వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఐ-ప్యాక్ సంస్థపై ఈడీ జరిపిన దాడుల్ని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అడ్డుకున్నారు. ఐ ప్యాక్ కార్యాలయానికి వెళ్లి మరీ.. కొన్ని డాక్యుమెంట్లను తనతో తీసుకెళ్లారు. దీంతో మమత చర్యకు వ్యతిరే కంగా ఈడీ.. కోల్ కతా హైకోర్టును ఆశ్రయించింది.మమత బెనర్జీ కీలక డాక్యుమెంట్లు తీసుకెళ్లి, నేరానికి పాల్పడ్డారని ఆరోపించింది. అయితే, ఈడీ ఆరోపణలను ఖండిస్తూ మమతా బెనర్జీకి చెందిన టీఎంసీ, ఐ-ప్యాక్ సంస్థలు హైకోర్టును ఆశ్రయించాయి. తమ డాక్యుమెంట్లను ఈడీ అక్రమంగా తీసుకెళ్లిందని, తమ పార్టీకి సంబంధించిన అంతర్గత వివరాల్ని సేకరించాలనుకుందని టీఎంసీ ఆరోపించింది. తమ ప్రైవసీకి భంగం కలిగించాలని ఈడీ ప్రయత్నించిందని కోర్టుకు తెలిపింది. తమ వద్ద సేకరించిన డాటాను భద్రంగా ఉంచేలా ఆదేశించాలని కోరింది. తమ పార్టీ వివరాల్ని, ప్రణాళికల్ని బయటపెట్టాలని చూడటం సరికాదని తెలిపింది. అయితే, ఈ ఆరోపణల్ని ఈడీ కొట్టిపారేసింది.తాము ఎలాంటి డాక్యుమెంట్లు తీసుకెళ్లలేదని కోర్టుకు తెలిపింది. తమ చర్యల వల్ల టీఎంసీకి ఎలాంటి నష్టం లేదని కోర్టుకు తెలిపింది. ఇరువురి వాదనలు విన్న జస్టిస్ సువ్ర ఘోష్.. ప్రాథమిక సాక్ష్యాల ఆధారంగా టీఎంసీ పిటిషన్లను కొట్టివేశారు. సుప్రీం కోర్టులో తేల్చుకోవాలని సూచించారు.

# మహబూబ్‌నగర్, నల్గొండలు వెనకబడిన జిల్లాలు

(మొదటి పేజీ తరువాయి)

విధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. నేడు రూ.60 కోట్లతో మూడు మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అలాగే కురుమూర్తి స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు కోసం రూ.140 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పనులు పూర్తయినట్లు బీఆర్ఎస్ చెబుతోందని.. కానీ రూ.27000 కోట్లు మాత్రమే ఎలా ఖర్చు అయిందని ఆయన ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణపై కేసీఆర్‌కు ప్రేమ లేదని.. అందుకే ఇక్కడ కేవలం మూడు సీట్లు మాత్రమే వచ్చాయని మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా దక్కలేదని విమర్శించారు.20 రోజుల్లో మునిసిపల్ ఎన్నికలు, త్వరలో జిల్లా పరిషత్ ఎన్నికలు రాబోతున్నాయని కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. ఈ రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చేవారని.. కానీ రేవంత్ రెడ్డి ఎల్లవేళలా ప్రజల్లోనే ఉంటారని మంత్రి పేర్కొన్నారు.

# అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

(మొదటి పేజీ తరువాయి)

మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

# ఎన్టీవీ జర్నలిస్టు అరెస్టు తొందరపాటు చర్య

## - కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్,జనవరి 14 :** ఎన్టీవీలో వచ్చిన ఓ కథనంపై రేవంత్ సర్కార్ ఓవర్ రియాక్షన్ చేస్తోంది. జర్నలిస్టులపై రేవంత్ సర్కార్ ప్రతాపంపై పౌరసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తాజాగా ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టులను కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి ఖండించారు. అర్ధరాత్రి జర్నలిస్టులను అరెస్ట్ చేయడం మంచిది కాదని హితవు పలికారు. నోటీసులు ఇచ్చి వ్యక్తిగతంగా వివరణ తీసుకుంటే బాగుండేదన్నారు. జర్నలిస్టుల అరెస్టులతో రాష్ట్రంలో యుద్ధ వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. తెలంగాణ పోలీసుల చర్యలను ఖండిస్తున్నా.. తలుపులు బద్దలుగొట్టి దౌర్జన్యంగా బద్దలుగొట్టి ఇంట్లోకి వచ్చారు. పండగకు భార్యతో వెళ్తుండగా ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్‌ను లాక్కెళ్లడం సరికాదు. ప్రొసీజర్, నోటీసులు లేకుండానే పోలీసులు అరెస్ట్ చేశారు. ఇది పార్టీకి, ప్రభుత్వానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు.

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం

- పండగపూట కక్షసాధింపు చర్యలు తగవు
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,జనవరి 14 :**ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పాలన చేతగాని సర్కారు.. పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగటం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా అని మండిపడ్డారు. ఇళ్లల్లో చొరబడి అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడానికి వాళ్లేమైన తీవ్రవాదులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. జర్నలిస్టుల అరెస్టులు, మీడియా- డిజిటల్ మీడియాపై సిట్లతో ఎవర్ని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు. మీ స్వార్థ రాజకీయాల కోసం ప్రజాస్వామ్య హననానికి పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. ఇదేనా నీ ప్రజాపాలన? ఇదేనా మీరు చెప్పిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ? అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్లు పరిపూర్ణచారి, సుధీర్‌లను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబంతో విదేశాలకు వెళ్తుండగా దొంతు రమేశ్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేయగా.. మరో ఇద్దరు రిపోర్టర్లను సైతం అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఐఏఎస్, మంత్రి వార్త వ్యవహారంలో ఎన్టీవీ న్యూస్ ఛానల్‌పై చర్యలకు సిద్ధమైన తెలంగాణ ప్రభుత్వం.. ఈ మేరకు జర్నలిస్టులను అరెస్టు చేశారు.

# అయ్యప్ప ఆలయంలో మకరజ్యోతి వేడుకలు





**గోదావరిఖని, జనవరి14, న్యూస్9:** కోల్ బెల్ట్ పారిశ్రామిక ప్రాంతంలోని కోదండ రామలయ అయ్యప్ప దేవాలయంలో మకర జ్యోతి ప్రత్యేక పూజలు జరిగాయి. బుధవారం స్వామివారికి ఉదయం అభిషేకం, నైవేద్యాలు హారతి ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు గుమ్మడి కుమార్ స్వామి నేతృత్వంలో జరిగిన వేడుకల్లో ఆలయ గురుస్వామి హనుమంతరావు, తొలి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి తదితరులు కళ్యాణ్ నగర్ లోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నుండి స్వామివారి ఆభరణాలు ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా అయ్యప్ప దేవాలయం వరకు తీసుకువచ్చి స్వామివారికి అలంకరణ చేశారు. స్వామివారి 18 మెట్ల కు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సేవకులు వడ్డేపల్లి దినేష్ కుమార్, గంప శ్రీనివాస్,రాకేష్, రాజయ్య,కృష్ణ లతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే దేశ అభివృద్ధి జరుగుతుంది

**-జయ విలాసిని అధినేత జెవిడి రాంబాబు**

**-ఆదాం అగరవుడ్ సంస్థ సీఈవో సంపంగి ప్రసాద్**



**కొనిజర్ల జనవరి 14:** మండల కేంద్రంలోని రామణాచార్య నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కిరణ్ అధ్యక్షతన మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేసి యువతను ఉద్దేశించి జయ విలాసిని అధినేత జెవిడి రాంబాబు గారు మాట్లాడుతూ పోటీతత్వం అనేది సహజమేనని ఎవరు గెలిచినా ఎవరు ఓడినా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి అన్నారు గ్రామంలో కక్ష సాధింపులు పెట్టుకోకుండా గ్రూపు రాజకీయాలకు యువత దూరంగా ఉండాలన్నారు అనంతరం ఆదాం ఆగారువుడ్ సంస్థ సీఈవో సంపంగి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మన లక్ష్యం వైపు గురి పెడితే తప్పకుండా విజయం సాధిస్తామన్నారు ఉదాహరణ మన గ్రామంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలు అని నేను గుర్తు చేశారు ఏది ఏమైనా గ్రామ ప్రజలందరూ ఈ నూతన సర్పంచ్ సహకారంతో గ్రామ అభివృద్ధి సహాయ సహకారాలు అందించాలని ప్రజలను వివిధ ప్రజా సంఘాల నాయకులను కోరారు గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రసాద్ కంపసాటి వెంకన్న తడకమళ్ళ సురేష్ వార్డు మెంబర్లు పాల్గొన్నారు

# బోగి మంటల్లో...కాంగ్రెస్ పార్టీ 420 హామీలు

**= మోసపూరిత కాంగ్రెస్ పార్టీ పాలనను చరమగీతం పాడాలి**

**= రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, జనవరి:14, న్యూస్ 9:** కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం...అబద్ధాల ప్రచారాలతో అమలు కాని హామిలను ఇచ్చి అధికారం లోకి వచ్చి ప్రజలను మోసం చేసి వారిని అరిగోస పెడుతుందని మోసపూరిత కాంగ్రెస్ పార్టీ కి చరమగీతం పాడాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రదాన చౌరస్తాలో బోగి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 420 హామీలు పత్రులను బోగి మంటల్లో వేసి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు బీ.ఆర్.ఎస్ శ్రేణులు వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని నమ్మి ఓటేస్తే ప్రజలను నట్టేటా ముంచారన్నారు. కేసీఆర్ . పదేళ్ల పాలనలో రైతు రాజ్యం తీసుకువచ్చేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. 2 ఎళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతంగానికి కన్నీళ్లే మిగిలాయన్నారు. కేసీఆర్ హాయంలో రైతులకు రైతుబంధు రైతు బీమా సకాలంలో ఎరువుల పంపిణీ 24 గంటల ఉచిత కరెంటు అందించి రైతుల కళ్లల్లో అనందం నింపారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతు కళ్లల్లో కన్నీరు మాత్రమే మిగిలిందని, రైతులను రోడ్డు మీదకు తీసుకువచ్చిన ఘనత రెవంత్ సర్కార్ దక్కుతుందని యూరియా కోసం రోజుల తరబడి దుకాణాలు ముందు ఎదురుచూడాల్సిన దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాముకుంట్ల భాస్కర్, జనగామ కవిత సరోజిని,నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు జక్కుల తిరుపతి, బుర్రి వెంకటేష్, నీరటీ శ్రీనివాస్ సంహచలం రత్నకర్ జిట్టవేన ప్రశాంత్ సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ కొడి రామకృష్ణ భానుచందర్ ఆవునూరి వెంకటేష్ కనకరాజ్ పవన్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# 17వ రాష్ట్ర మహాసభలలో. ఐక్య పోరాటాలను రూపొందిస్తాం : సీఐటీయూ ఆర్జీవన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్





**గోదావరిఖని, జనవరి14, న్యూస్ 9 :** ఆర్జీవన్ లోని ఏరియా వర్క్ షాప్, ఓసిపి 5, +ఎఎ- 11, 2 ఇంక్లైన్ లలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర 17వ మహాసభలు జనవరి 18న మందమరి ఏరియాలో జరుగుతున్న సందర్భంగా గోడ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మెండె శ్రీనివాస్ మాట్లాడారు. ఐక్యత పోరాటమే నినాదంగా ఏర్పడిన సింగరేణి కాలరేస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు 17వ రాష్ట్ర మహాసభలు జనవరి 17,18 తేదీలలో జరుగుతున్నాయని ఈ మహాసభలలో మరిన్ని ఐక్య పోరాటాలు రూపొందించే విధంగా పలు చర్చలు తీర్మానాలు జరగనున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలతో యాజమాన్యాలు కార్మిక సంఘాల ప్రాధాన్యత తగ్గించే దిశగా రాజకీయాలను ప్రోత్సహించడం సరైనది కాదని, కార్మికులు కష్టపడితేనే సంస్థల మనుగడ కొనసాగుతాయని, కార్మికులు లేకుంటే అధికారులు గానీ యాజమాన్యాలు గానీ ఉండవన్న సంగతి తెలుసుకోవాలని, కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘాలే పోరాటం చేస్తాయని, కార్మిక సంఘాలను బలపరచుకోవాల్సిన బాధ్యత కార్మికులకు ఉన్నదని ఇప్పటికే గెలిచిన సంఘాలు మాట్లాడిన అంశాలపై యాజమాన్యాలు సర్క్యులర్లు ఇవ్వడంలేదని ఇప్పటికైనా అన్ని సంఘాలను కలుపుకొని పోరాటం చేయాలన్నారు. మరోవైపు ఎన్నొత్తగా తీసుకువచ్చిన 150 మస్టర్ల నిబంధన సర్క్యులర్ వలన పలువురు కార్మికులకు ఇంక్రిమెంట్ల కటింగ్, డిస్మిస్ లెటర్లు వస్తున్న కూడా యాజమాన్యంతో మాట్లాడి ఆపినామని చెప్పిన యూనియన్లు ఇప్పటివరకు స్పందించకపోవడం సరైనది కాదని వెంటనే లెటర్లు ఇచ్చిన వారందరికీ న్యాయం చేయాలని మరియు ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఓడి మస్టర్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలకు ముందే కార్మికుల దీర్ఘకాలిక సమస్యలైన అలవెన్స్ లపై ఐటి మాఫీ, స్వంతింటి కల, మారుపేర్ల విషయంతో పాటు వారిని పెండింగ్ అంశాలపై నిర్ణయం తీసుకోవాలని లేదంటే ఎన్నికలలో తగిన బంగపాటు తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, ఆనబోయిన శంకరన్న, పుప్పాల శ్రీనివాస్, పెంద్యం సమ్మయ్య, సిహెచ్ లక్ష్మణ్, బి. బీమా నాయక్, జంగాపల్లి మల్లేష్, పోలేటి నరేష్, నంది నారాయణ, బాదే రవి, బొద్దుల ఓదెలు, సంతోష్, బొడ్డుపల్లి రవి, ఈద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి







**విజయవాడ, జనవరి 14, 2026, (న్యూస్9):** భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు సాదర స్వాగతం పలికారు.అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భోగి పర్వదినం వేళ తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరిపై కనకదుర్గమ్మ కృపాకటాక్షాలు ఉండాలని, అందరి జీవితాల్లో శాంతి సమృద్ధులు నిండాలని ఆయన ఆకాంక్షించారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల సాకారం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**వరంగల్, జనవరి 14, 2026, (న్యూస్9):** పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు స్పష్టం చేశారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని గుండ్ల సింగారంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించుకున్న నూతన గృహాల ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గ్రామానికి చెందిన శాతరాశి కవిత–రాజకుమార్ మరియు గడిపి పూజ–శ్రీకాంత్ దంపతులు ప్రభుత్వం అందించిన ?5 లక్షల ఆర్థిక సహాయంతో తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారుల ఇళ్లలో ఇందిరమ్మ, సోనియా గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలతో కలిసి గృహప్రవేశం చేయించి, వారికి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మాట తప్పని ప్రభుత్వం: ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, వారి మోహంలో చిరునవ్వు చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వంపై విమర్శలు: గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను వంచించారని, ఒక్క ఇల్లు కూడా పూర్తిస్థాయిలో ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు.అర్హులందరికీ లబ్ధి: ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడైన పేదవాడికి సొంతిల్లు నిర్మించి ఇస్తామని, రానున్న రోజుల్లో ఈ పథకాన్ని మరింత వేగవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ మండల పార్టీ అధ్యక్షుడు మాదాసి అజయ్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుట్ట తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



**వేములవాడ, జనవరి 14 :** అభివృద్ధి, సంక్షే మానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతూ ప్రజల మన్ననలను పొందుతున్నామని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ అన్నారు. ఎన్నికలో సమయాల్లో వచ్చి భావో ద్వేగాలను క్రియేట్ చేసి ఓట్లు కొల్లగొట్టాలని కొంత మంది చూస్తారని అన్నారు. పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్ లో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. ప్రజల నమ్మకాలను ఎక్కడ వమ్ము చేయకుండా ముందుకు సాగుతున్నామన్నారు. ఆధ్మాత్మిక క్షేత్రమైన వేములవాడను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేం దుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని తెలి పారు. ఇప్పటికే రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.150 కోట్లు నిధులు మంజూరయ్యాయని, రూ.47కోట్లతో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, పట్టణ సుందరీకరణలో భాగం గా రూ.2.65 కోట్లతో సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులు, రూ.4 కోట్లతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు, రూ.1.40 కోట్లతో గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటు పనులు జరుగుతున్నా యని వివరించారు. కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకుంటుందని దానికి నిదర్శనమే నియోజ కవర్గ స్థాయి ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిస్టియన్ ఒక్కో భవనానికి రూ. 1.30 కోట్లు నిధులు మంజూరయ్యాయని, పట్టణంలో అసంపూర్తిగా ఉన్న షాదీఖాన కోసం రూ.80లక్షలు, మూల వాగులో వున్నగంగపుత్రుల గంగమ్మ ఆలయానికి వెళ్లేందు కు బ్రిడ్జి నిర్మాణానికి రూ.80లక్షలు ప్ర భుత్వం మంజూరు చేసిందని అన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపైన ప్రజల సంపూర్ణ ఆశీస్సులు అందించాని కోరారు.పట్టణాభివృద్ధి చేసేందుకు మరిం త అవకాశం కల్పించాలన్నారు. కొన్ని పార్టీలు ఎన్నికల సమయంలో వచ్చిన ప్రజల్లో భావోద్వే గాలను నింపు ఓట్లను కొల్లగొట్టాలని చూస్తారన్నారు. వేముల వాడ మున్సిపల్ చైర్మన్ పీఠం బీఆర్ఎస్, బీజేపికి అవకాశం ఇచ్చారని, వారు ఎలాంటి అభివృద్ధి చేశారో ప్రజలు గమ నించారని, ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించి అభివృద్ధిని చూడండని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, సంద్రగిరి శ్రీనివాస్, బింగి మహేష్, సంఘ స్వామి యాదవ్, కూరగాయాల కొమురయ్య, చిలుక రమేష్, సాగరం వెంకటస్వామి అక్రమ్ తదిత రులు ఉన్నారు.

# ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు









**ఐనవోలు, జనవరి 14, 2026, (న్యూస్9):** భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని హన్మకొండ జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బుధవారం పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి ఎమ్మెల్యే నాగరాజు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.
మంత్రి, ఎమ్మెల్యేల పర్యటనలోని ముఖ్యాంశాలు: సౌకర్యాల పరిశీలన: జాతర ఏర్పాట్లను మంత్రి, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, వైద్యం, భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బస్సు ప్రయాణం: జాతర సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్ స్టాండ్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు స్వయంగా బస్సులో ప్రయాణించి భక్తులతో ముచ్చటించారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు: వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఐనవోలు ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. స్వామివారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రసంగం: ఐనవోలు మల్లికార్జున స్వామి ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాత కష్టాలను విడిచి కొత్త ఆశలతో ప్రజలు ముందుకు సాగాలని భోగి పండుగ సందేశాన్ని ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఈవో సుధాకర్, పలువురు ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

**-నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్**



**కందనూలు, జనవరి 14 :** ఆటలు మా నసికోల్లాసానికి దోహపడు తాయని డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండ లంలోని శ్రీపురం గ్రామంలో మంగళవారం శ్రీపురం క్రికె ట్ లీగ్ పేరుతో క్రికెట్ పోటీ లు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడుతూ ఆటలు పోటీ కోస మే కాక మానసికోల్లాసానికి ఆడాలని ఆటల్లో గెలుపోటములు సహజమని ఓడిన వారు మళ్లీ గెలవడానికి ప్రయత్నం చేయాలని, అలాగే గెలిచిన వారు ఇంకా మంచిగా రాయడానికి ప్రాక్టీస్ చేయాలని ఆటలు, మానసిక ప్రశాం తతను కాపాడాలి కాని విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ గోవర్ధన్, సర్పంచ్ గీతారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటయ్య, చంద్రనా రాయణ, శేఖర్, ఓర్సు బంగారయ్య, కిష్టారెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.క్రీడాకారుడికి ఆర్థిక సాయంతిమ్మాజిపేట, జనవరి 14 () : యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాల ని వాటికి బానిసలు కావద్దని నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఉమ్మడి పుల్లగిరి గ్రామపంచాయతీ శివారులో బుధవారం యువతకు నిర్వహించిన అవగాహన సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు మేల్కొనాల ని తమ భవిష్యతు మార్చుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాల న్నారు. రెండు రోజులుగా సర్పంచ్ ముడావత్ నీల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొం దిన వారికి బహుమతులను అందజేశారు. అదే విధంగా జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్‌లో ప్రతిభ ను కనబర్చి బంగారు గెలుపొందిన కొడావత్ తండాకు చెందిన స్వప్నకు కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు గోవింద్‌నాయక్ అందించిన రూ.45వేలను డీఎస్పీ ద్వారా ఆమెకు అందజేశా రు. ఈ సమావేశంలో సీఐ అశోక్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్‌పాల్గొన్నారు.యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐకోడేరు, జనవరి 14 : యువ త డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిస లు కావద్దని వాటికి దూరంగా ఉండాలని ఎస్ఐ వేణుగోపాల్ అన్నారు. బుధవారం మండల పరి ధిలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో భారత ప్రజా తంత్ర యువజన సమైక్య ఆధ్వర్యంలో ముద్రిం చిన 2026 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరిం చారు. ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ని ర్మాణంలో యువతదే కీలకమన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శివగెలుపొందిన కొడావత్ తండాకు చెందిన స్వప్నకు కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు గోవింద్‌నాయక్ అందించిన రూ.45వేలను డీఎస్పీ ద్వారా ఆమెకు అందజేశా రు. ఈ సమావేశంలో సీఐ అశోక్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్‌పాల్గొన్నారు.యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐకోడేరు, జనవరి 14 : యువ త డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిస లు కావద్దని వాటికి దూరంగా ఉండాలని ఎస్ఐ వేణుగోపాల్ అన్నారు.శంకర్ వరప్రసాద్ మాట్లా డుతూ ఎంతో మంది యువకులను దే?శ భవి ష్యత్తుపై అవగాహన కల్పించి ఉత్తమ పౌరు లుగా తీర్చిదిద్దడంలో డీవైఎఫ్ఐకి సాటి లేదన్నా రు కార్యక్రమంలో జిల్లా డీవైఎఫ్ఐ కమిటీ సభ్యుడు చంద్రశేఖర్, వంశీ, ప్రేమ్‌కుమార్, జనుంపల్లి నాయకులు శ్రీకాంత్, శివకుమార్, రామస్వామి పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

## రూ. 5 కోట్లతో క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి – మంత్రి వివేక్‌వెంకటస్వామి

**మందమర్రిటౌన్, జనవరి 14 :** త్వరలో జరగనున్న మున్సిపాలిటీలో ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు గల్లంతవుతాయని, కాంగ్రెస్ పార్టీదే విజయమని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో ఐదు కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలను విస్మరించారన్నారు. తమ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతో పాటు రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం, కొత్త రేషన్‌కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. నియోజకవర్గంలోని మున్సిపాలిటీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. కేసీఆర్ కుటుంబం ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి కుంభకోణాలతో కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని విమర్శించారు. ఆ డబ్బుల కోసం గొడవ పడుతున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని, ఆ పార్టీలకు ఓట్లు వేస్తే ఒరిగేదేమీ లేదన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని వార్డుల్లో అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. మున్సిపాలిటీకి రానున్న రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. చెన్నూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట వేస్తానని పేర్కొన్నారు. పాలకవర్గంలేని మందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో మూడు వేలకు పైగా ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశామని, రెండో విడతలో కూడా పెద్ద ఎత్తున మంజూరు చేస్తామన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారన్నారని తెలిపారు. క్యాతనపల్లిలో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రజలు తనదృష్టికి తీసుకువచ్చారని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలందరు తాము చేస్తున్న అభివృద్ధిని పరిశీలించాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను నిలిపివేశామన్నారు. అనంతరం మంత్రిని కాలనీ వాసులు సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, నాయకులు అబ్దుల్ అజీజ్, శ్రీనివాస్, సమ్మయ్య, పల్లె రాజు, విజయ తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి జిల్లాలో ఘోరం 600 వీధికుక్కల మృతి పోలీసులకు ఫిర్యాదు!



**కామారెడ్డి జిల్లా:** కామారెడ్డి జిల్లాలో మానవత్వం మంటగలిసే ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు గ్రామాల్లో సుమారు 600కు పైగా వీధి కుక్కలను దారుణంగా చంపేశారు. పాల్వంచ, ఫరీద్‌పేట్, బండరామేశ్వర్‌పల్లి, భవానీపేట, వాడి గ్రామాల్లో ఈ దారుణం జరిగింది. కుక్కల బెడద ఎక్కువగా ఉందనే నెపంతో ఇలా సామూహికంగా వాటిని అంతం చేయడం ఇప్పుడు స్థానికంగా పెద్ద కలకలం రేపుతోంది. ఈ దారుణానికి సంబంధించి గ్రామాల్లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌ల పైనే ఆరోపణలు వస్తున్నాయి. వారి ఆధ్వర్యంలోనే కుక్కలకు విషం పెట్టి చంపించారని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కల సమస్య ఉంటే వాటికి సంతానోత్పత్తి నియంత్రణ ఆపరేషన్లు చేయించాలి కానీ, ఇలా ప్రాణాలు తీయడం చట్టవిరుద్ధమని వారు మండిపడుతున్నారు. విషయం తెలుసుకున్న జంతు హక్కుల కార్యకర్తలు వెంటనే స్పందించారు. మూల రజని, అనిత, భాను ప్రకాష్, గోవర్ధన్ బృందం మాచారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు. కుక్కలను ఎక్కడెక్కడ పాతిపెట్టారో ఆ ప్రాంతాలను గుర్తించి పరిశీలించారు. మూగజీవులను పొట్టనబెట్టుకున్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు మరియు జంతు ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

# భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల వ్యవహారం బస్వరాజ్ భారీ స్కామ్ లగ్జరీ కార్లు థయ్‌లాండ్ టూర్లు

**హైదరాబాద్ :** ధరణి పోర్టల్ సాక్షిగా సాగు భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల మళ్లింపు వ్యవహారంలో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ భారీ కుంభకోణానికి ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న యాదగిరిగుట్టకు చెందిన బస్వరాజ్ అనే వ్యక్తి ప్రభుత్వ ఖజానాకు కన్నం వేసి రూ. కోట్లు కొల్లగొట్టినట్లు విచారణలో తేలింది. జనగామ కేంద్రంగా బయటపడిన ఈ 'డిజిటల్ దోపిడీ' వెనుక ఆధునిక హ్యాకింగ్ సాఫ్ట్‌వేర్ బర్ప్ సూట్ వాడినట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు బస్వరాజ్.. కేవలం రిజిస్ట్రేషన్ ఛార్జీల మళ్లింపు ద్వారానే ఏకంగా రూ. 11 కోట్లు వెనకేసినట్లు సమాచారం. ఈ అక్రమ సంపాదనతో అతను అత్యంత విలాసవంతమైన జీవితాన్ని గడిపాడు. ఖరీదైన ఫార్చ్యూనర్ కార్లు కొనడమే కాకుండా, పదేపదే థయ్‌లాండ్ వంటి విదేశీ పర్యటనలు చేస్తూ ఎంజాయ్ చేసేవాడని పోలీసులు గుర్తించారు. ఇతనికి పాండు అనే మరో వ్యక్తి సహకరించినట్లు తెలుస్తోంది. బస్వరాజ్ వద్ద 1,200కు పైగా రిజిస్ట్రేషన్ పత్రాలు లభించడం ఈ దోపిడీ తీవ్రతను అద్దం పడుతోంది. ఈ కుంభకోణంలో 'బర్ప్ సూట్' సాఫ్ట్‌వేర్‌ను నిందితులు అద్భుతంగా వాడుకున్నారు.




సాధారణంగా రైతులు రిజిస్ట్రేషన్ ఛార్జీలను నగదు రూపంలో ఆన్‌లైన్ సేవా కేంద్రాల్లో చెల్లిస్తారు. ఉదాహరణకు ఒక రైతు రూ. 15,000 ఛార్జీ ఇస్తే.. నిర్వాహకులు అందులో కేవలం రూ. 150 మాత్రమే బ్యాంకుకు చెల్లించేవారు. అయితే బర్ప్ సూట్ సాఫ్ట్‌వేర్ ద్వారా బ్యాంకింగ్ డేటాను ఇంటర్సెప్ట్ చేసి ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం రూ. 15 వేలు జమ అయినట్లు తప్పుడు రశీదులు సృష్టించేవారు. ఇలా ఒక్కో లావాదేవీలో వేల రూపాయలు దోచుకుంటూ ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేశారు. ప్రాథమిక విచారణ ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4,800 లావాదేవీల్లో అక్రమాలు జరిగినట్లు, దీనివల్ల ప్రభుత్వానికి రూ. 52 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు తేలింది. ముఖ్యంగా జనగామ, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఈ అక్రమాలు తారస్థాయిలో జరిగాయి. ఈ వ్యవహారం అధికారులకు తెలిసినా బయటకు రాకుండా ఉండేందుకు నిందితులు వారికి భారీగా 'మామూళ్లు' ముట్టజెప్పినట్లు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు సమాచారం. ఈ భారీ స్కామ్‌పై ప్రభుత్వం ఇప్పటికే రెవెన్యూ, పోలీస్, రిజిస్ట్రేషన్ విభాగాలతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. బస్వరాజ్ లాంటి నిందితులు పోర్టల్‌లోని సాంకేతిక లోపాలను ఎలా వాడుకున్నారనే కోణంలో విచారణ ముమ్మరంగా సాగుతోంది.

# హైదరాబాద్ అల్వాల్‌లో కార్ల షోరూంలో భారీ అగ్నిప్రమాదం

అల్వాల్ ప్రాంతంలో బుధవారం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక ట్రూవేల్యూ సెకండ్ హ్యాండ్ కార్ల షోరూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు షోరూం అంతటా వ్యాపించడంతో చుట్టుపక్కల వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఆకాశంలోకి దట్టమైన నల్లటి పొగలు కమ్ముకోవడంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు వారు తీవ్రంగా శ్రమిస్తున్నారు. షోరూంలో కార్లు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో అక్కడ ఉన్న సిబ్బంది క్షేమంగా బయటపడ్డారా లేదా అనే సమాచారం ఇంకా పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉంది. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ మంటలు అంటుకున్నాయా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ప్రమాదం కారణంగా షోరూం చుట్టుపక్కల భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆస్తి నష్టం భారీగానే ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



# రేవంత్ భాషలో సిట్ అంటే కూర్చోవాలేమో

**హైదరాబాద్:** జర్నలిస్టుల అరెస్టుపై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు మెతుకు ఆనంద్ మండిపడ్డారు. జర్నలిస్టులను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ వార్త చానల్‌లో వచ్చిన కథనం నేపథ్యంలో చానళ్లు, డిజిటల్ మీడియా హ్యాండిళ్లపై దర్యాప్తు కోసం రేవంత్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడంపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారంలో సీరియల్స్‌లో మాదిరి 8 మంది పోలీసులతో సిట్ ఏర్పాటు చేశారని ధ్వజమెత్తారు. ఎప్పుడో రేవంత్ రెడ్డిపై పోస్టు పెట్టిన కావలి వెంకటేష్‌పైనా సిట్ వేశారని మెతుకు ఆనంద్ తెలిపారు. కొడంగల్ మద్దూరుకు చెందిన వ్యక్తిని కూడా సిట్‌లో ఇరికించారని పేర్కొన్నారు. అసలు సిట్ అనే దానికి ఏమైనా విలువ ఉందా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్ భాషలో సిట్ అంటే కూర్చోవాలి.. స్టాండ్ అంటే నిలబడాలేమో అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ అనుచరులు మా వాళ్లను బెదిరించారని తెలిపారు. దీనిపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ అవాస్తవాలు ప్రచారం చేస్తే సిట్ వేశారా అని



ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కూడా అర్ధరాత్రి బుల్లెట్ మీద పోతున్నాడని మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలపై సిట్ వేయరా అని ప్రశ్నించారు. ఆ రోజు ప్రెస్‌మీట్‌లో కోమటిరెడ్డికి ఏడుపొక్కటే తక్కువైందని అన్నారు. ఇంత విషమిచ్చి చంపండని కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని గుర్తుచేశారు. మరి ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న వారిపై సిట్ వేయరా అని నిలదీశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటి ముందు కాంట్రాక్టర్లు ధర్నా చేశారని మెతుకు ఆనంద్ గుర్తుచేశారు. బిల్లులు చెల్లించేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా కమీషన్లపై ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. దానిపై కదా సిట్ వేయాల్సింది అని అన్నారు. తుపాకీ పెట్టి బెదిరించి రూ. 300 కోట్లు అడిగారని మంత్రి కొండా సురేఖ కూతురు చెప్పారు.. దానిపై కదా సిట్ వేయాల్సిందని అన్నారు. ములుగు జిల్లాలో మంత్రి ఇసుక దందా చేస్తున్నట్లు పత్రికల్లో వచ్చిందని తెలిపారు. దానిపై రేవంత్ రెడ్డి ఎందుకు సిట్ వేయలేదని ప్రశ్నించారు. వికారాబాద్‌లో ఎవరిని కదిలించినా కమీషన్లే అని విమర్శించారు. పోలీసుల దగ్గర మామూళ్లు, ట్రాన్స్‌ఫర్లకు కమీషన్లు అడుగుతున్నారని తెలిపారు. మోమిన్‌పేటలో రెండేళ్లలో ముగ్గురు సీఐలు మారారని తెలిపారు.

# గొంతుకోసిన చైనా మాంజా వాహనదారుడు మృతి



**సంగారెడ్డి జిల్లా, జనవరి 14:** సంగారెడ్డి మండలం పసల్వాడి గ్రామంలో భయానక ఘటన చోటుచేసుకుంది. చైనా మాంజా మెడకు తగిలి గొంతు కోసుకుపోవడంతో ఓ ద్విచక్ర వాహనదారుడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని బిహార్ రాష్ట్రానికి చెందిన అద్వైక్‌గా గుర్తించారు పోలీసులు. కొంతకాలంగా అతడు పసల్వాడిలోని ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అయితే, ఇవాళ(బుధవారం) బైక్‌పై వెళుతుండగా చైనా మాంజా రోడ్డుకు అడ్డంగా వెళాడుతోంది. అది కంటికి కనిపించకపోవడంతో ఒక్కసారిగా అతని గొంతుకు చుట్టుకుని కోసేసింది. ఈ ప్రమాదంలో తీవ్ర రక్తస్రావంతో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. అయితే, ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. మాంజా గొంతుకు లోతుగా కోసుకోవడంతో అద్వైక్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చైనా మాంజా వల్ల మనుషులు, పక్షులు, జంతువులు తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని ఇప్పటికే నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ చైనా మాంజా విక్రయాలు కొనసాగుతుండటంతో అనేక మంది గాయపడుతున్నారు. కాగా.. తెలంగాణలో చైనా మాంజా విక్రయం, వినియోగం, రవాణా పూర్తిగా నిషేధించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో పోలీసులు ముమ్మరంగా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో రూ. 1.24కోట్ల విలువైన చైనా మాంజా స్వాధీనం చేసుకున్నారు. చైనా మాంజా విక్రయిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసిన పోలీసులు దాదాపు 143 మందిని అరెస్టు చేశారు. వేలాదిగా బాబిన్లను పట్టుకున్నారు. అటు సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లోనూ పోలీసులు తనిఖీలు చేసి.. చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. చైనా మాంజాను పూర్తిగా నిషేధించాలని.. ఎక్కడైనా ఈ మాంజాను విక్రయించినా, వినియోగించినా సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కాళేశ్వరం ఆనకట్టల పునరుద్ధరణపై సర్కార్ దృష్టి - వచ్చే నెల నుంచి పనులు!

**కాళేశ్వరం:** కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణపై సర్కార్ దృష్టి పెట్టింది. కేంద్ర జలసంఘం మార్గదర్శకాలకు అనుగుణంగానే మరమ్మతులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరమ్మతులకు డిజైన్లు అందించేందుకు బాంబే ఐఐటీ భాగస్వామ్యంతో ముందుకొచ్చిన ఆర్వీ ఇండియాను ఎంపిక చేసినట్లు నీటి పారుదల అధికారులు సీఎంకు చెప్పారు. వచ్చే నెల నుంచి పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేసి ఆయకట్టుకు నీళ్లివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆనకట్టలతో పాటు ప్రాజెక్టులపై సీఎం సమీక్ష : రాష్ట్రంలోని ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధికారులు, ఇంజినీర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమావేశమయ్యారు. శుక్రవారం ప్రారంభించనున్న చనకా-కొరాటా, సదర్మాట్ ఆనకట్టలతో పాటు చిన్న కాళేశ్వరం, దేవాదుల సహా గోదావరి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆయా ప్రాజెక్టుల కింద ఆయకట్టు, ఇంకా చేయాల్సిన భూసేకరణ, అందుకోసం అవసరమయ్యే వ్యయం తదితర అంశాల గురించి ఆరా తీశారు. ఆనకట్టల మరమ్మతుల ప్రక్రియలపై సీఎం ఆరా : వీలైనంత త్వరగా భూసేకరణ సహా పనులు పూర్తి చేసి ఆయకట్టుకు నీరు అందించాలని ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైన నిధులను విడుదల చేస్తామని పేర్కొన్నారు. భూసేకరణ కోసం నిధుల



ఇబ్బంది ఉండబోదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని ఆనకట్టల మరమ్మతుల ప్రక్రియ పురోగతిపైనా సీఎం ఆరా తీశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతుల కోసం డిజైన్ కన్సల్టెన్సీని ఖరారు చేసినట్లు అధికారులు వివరించారు. బాంబే ఐఐటీ భాగస్వామ్యంతో వచ్చిన ఆర్వీ ఇండియాను ఎంపిక చేసినట్లు చెప్పారు. నీటిపారుదల ప్రాజెక్టులరై సీఎం రేవంత్?రెడ్డి సమీక్ష - మరో నెలలో బ్యారేజీల మరమ్మతులు ప్రారంభమయ్యే అవకాశం పూర్తి స్పష్టత తర్వాతే ప్రక్రియ ప్రారంభం : ఇప్పటికే సీడబ్ల్యూపీఆర్?ఎస్? ఆధ్వర్యంలో మూడు ఆనకట్టల వద్ద పరీక్షలు జరుగుతున్నట్లు చెప్పారు. అన్నారం, సుందిళ్లలో ఫిబ్రవరి నుంచి అన్ని పనులు సమాంతరంగా చేపట్టాలని భావిస్తున్నట్లు వివరించారు. మేడిగడ్డ విషయంలో పూర్తి అవగాహన, స్పష్టత వచ్చిన తర్వాతే మరమ్మతుల ప్రక్రియ ప్రారంభించాలని భావిస్తున్నారు. కన్సల్టెన్సీ ఇచ్చిన డిజైన్లను కేంద్ర జల సంఘం పరిశీలించి ఆమోదించిన తర్వాతే మరమ్మతుల విషయంలో ముందుకెళ్లాలని సీఎం స్పష్టం చేశారు. పోలవరం-నల్లమలసాగర్‌కు సంబంధించి సుప్రీంకోర్టు విచారణలో వచ్చిన అంశాలు, తదుపరి కార్యాచరణ సహా ఇతర అంశాలపై ముఖ్యమంత్రి చర్చించినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రత్యేత దృష్టి : కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. సుమారు రూ.లక్ష కోట్లు వ్యయం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ముందుకెళ్లే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. కుంగిన మేడిగడ్డ సీపేజీ, ఇసుకమేట సమస్య ఎదుర్కొంటున్న ఇతర బ్యారేజీల విషయంపై దృష్టి సారించింది. ఎన్?డీఎస్?ఏ సిఫార్సుల అమలు, జస్టిస్? పీసీ ఘోష్? కమిషన్?, విజిలెన్స్? నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటూనే, ఇతర పనులను చేయాలని నిర్ణయించింది. ఇందులో ప్రత్యేకించి ఎల్లంపల్లి నుంచి దిగువన అన్ని రకాల పనులను పూర్తి చేసి, ఆ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వడానికి ఏం చర్యలు తీసుకోవాలన్న అంశంపై ప్రణాళికలు చేస్తుంది.

# భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీల దారి మళ్లింపు వ్యవహారం

**హైదరాబాద్ :** సాగు భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి జనగామ కేంద్రంగా జరిగిన ఛార్జీల దారి మళ్లింపు వ్యవహారంలో అక్రమార్కులు 'బర్ప్ సూట్' అనే ఆధునిక సాఫ్ట్‌వేర్ వాడినట్లు వెలుగులోకి వచ్చింది. చలానాల చెల్లింపు ప్రక్రియలోకి చొరబడ్డ నిందితులు, ఈ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి అక్రమాలకు పాల్పడి ఉంటారని, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల చాలాకాలంగా ఇది జరుగుతోందని అధికారులు అనుమానిస్తున్నారు. జనగామలోని ప్రైవేటు ఆన్‌లైన్ కేంద్రం ద్వారా జరిగిన ఒక లావాదేవీలో అవకతవకలు జరిగినట్లు గుర్తించిన తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఇటీవల కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఖాజానాకు రూ. 52 కోట్ల నష్టం : ఈ ఉదంతం బయటకు రావడంతో రెవెన్యూ అధికారులు జరిపిన ప్రాథమిక విచారణలో మొత్తం 4,800 లావాదేవీల ద్వారా ప్రభుత్వ ఖాజానాకు రూ. 52 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్లు తేలింది. రంగారెడ్డి, జనగామ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఇలాంటి లావాదేవీలు అత్యధికంగా జరిగినట్లు గుర్తించారు. ఈ అక్రమాలపై విచారణకు ప్రభుత్వం రెవెన్యూ, పోలీసు, రిజిస్ట్రేషన్? తదితర విభాగాలకు చెందిన అధికారులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసింది. ఇప్పటికే స్లాట్లు బుక్ చేసిన ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. పోర్టల్‌లోని లోపాలను అడ్డం పెట్టుకొని నిందితులు అక్రమాలకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు.



# మేడారంలో కొనసాగుతున్న ముందస్తు మొక్కులు

**తాడ్వాయి(ములుగు):** మేడారంలో వనదే వతలు సమ్మక్క-సారలమ్మలను భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మంగళవారం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు వనదేవతలను దర్శించుకున్నారు. తల్లుల గద్దెలకు పూజలు చేసి కోరికలు తీరాలని వేడుకున్నారు. ప్రకృతి దేవతలుగా కొలువైన అమ్మ వార్లను దర్శించుకుని పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, చీరె సారె, ఎత్తు బంగారం(బెల్లం), కొబ్బరికాయలు, యాట మొక్కులు సమర్పించుకున్నారు. 30వేల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవస్థానం అధికా రులు తెలిపారు. భక్తుల రాకతో గద్దెల పరిసరాలు, దేవస్థా నం ప్రాంగణం రద్దీగా మారాయి. ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలతో డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, సమ్మక్క- సారలమ్మల నామస్మరణల తో మేడారం పరిసరాలు, దేవస్థానం మార్మోగింది. వనదేవ తలను దర్శించుకున్న భక్తులు పరిసరాల్లో విడిది చేసి బంధుమిత్రులతో విందు భోజనాలు చేశారు. రోడ్లపై దుబ్బ తొలగింపు తాడ్వాయి: మహాజాతర సందర్భం గా జరుగుతున్న అభివృద్ధి పనులతో రోడ్డు మట్టి, దుబ్బతో నిండిపోయాయి. దీంతో పారిశుధ్య కార్మికుల ద్వారా అధికారులు రోడ్లపై ఉన్న దుబ్బను తొలగించారు. అంతేకాకుండా రోడ్లు శుభ్రం చేసే ప్రత్యేక యంత్రాలతో రాత్రి సమయాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



పటిష్ఠ చర్యలు చేపడుతున్నామని డీపీవో వెంకయ్య తెలిపారు. అదనపు కార్మికులతో ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తున్నామని అన్నారు. దేవస్థానంలో పూజిత వృక్షాలుతాడ్వాయి: మేడారం దేవస్థానంలో వ నదేవతల దేవతా వృక్షాలు, పూజి త వృక్షాలను భక్తులకు తెలిసేలా అధికారులు నాటుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం సమ్మ క్క- సారలమ్మల గద్దెల దేవస్థా నం పరిసరాల్లో అధికారులు వృ క్షాలను నాటారు. దేవస్థానం ఆధునికీకరణ పనుల్లో భాగంగా చే పట్టిన అభివృద్ధి పనుల్లో ఈ వృక్షా లను అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. మొబైల్ మరుగుదొడ్లు. తాడ్వాయి: మేడారానికి మందస్తుగా తరలివస్తున్న మహిళా భక్తుల కోసం అధికారులు మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాలైన ఆర్టీసీ బస్టాండ్, దేవస్థానం పరిసరాలు, జంపన్నవాగు, చిలకలగుట్ట, దేవస్థానం సమీపంలోని పార్కింగ్ వద్ద వీటిని అందుబాటులోకి తెచ్చారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు సౌకర్యాల నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంతో ఈ మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. చిలకల గుట్టకు దారి. తాడ్వాయి: మహాజాతర సందర్భం గా సమ్మక్క గద్దెకు వచ్చే చిలకలగద్దె దారిని అధికారులు కార్మికులతో మంగళవారం శుభ్రం చేశారు. ఈ నెల 29న సమ్మక్క దేవత ప్రభుత్వ లాంఛనాలతో గద్దెకు చేరుకోవడం తెలిసిందే. అయితే రెండు సంవత్సరాలుగా గేటు మూసి ఉండటంతో గుట్టకు వెళ్లేదారిలో పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నాయి. మహాజాతర ఏర్పాట్లలో భాగంగా అధికారులు సిబ్బందితో శుభ్రం చేయిస్తున్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హోరాహోరీగా కోడి పందేలు భారీగా తరలివచ్చిన జనం



**అమరావతి, జనవరి 14:** రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి.గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు.ఏలూరు జిల్లా కైకరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబల పట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు. కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

# భోగి వేడుకల్లో హైలెట్‌గా నిలిచిన భారీ భోగి దండ



**కోనసీమ జిల్లా, జనవరి 14:** హిందువులు జరుపుకునే పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటి. తెలుగువారు మూడు రోజుల పాటు ఈ పండుగను జరుపుకుంటారు. ముఖ్యంగా మొదటి రోజు నిర్వహించే భోగి ప్రత్యేకమనే చెప్పుకోవాలి. తెల్లవారు జామునే అభ్యంగ స్నానమాచరించి.. ఆవు పేడతో చేసే పిడకలను భోగి మంటల్లో వేస్తారు. చిన్నా పెద్దా అంతా కలిసి భోగి మంటల చుట్టూ తిరుగుతూ ఆడిపాడుతూ ఉత్సాహంగా గడుపుతారు. ప్రతి ఇంటి ముంగిళ్లలో భోగి మంటలు దర్శనమిస్తాయి. ఇంట్లోని పాత, ఉపయోగంలో లేని వస్తువులను భోగి మంటల్లో వేస్తే శుభం కలుగుతుందని ప్రజలు విశ్వసిస్తారు. ఇదిలా ఉండగా.. భోగి పండుగను పురస్కరించుకుని అంబేద్కర్ కోనసీమలో రూపొందించిన భారీ భోగి దండ అందరినీ ఆకట్టుకుంటోంది. అమలాపురంలోని రంగాపురం గ్రామస్థులు ఈ భోగి మాలతో నేటి సంక్రాంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. దాదాపు 20 వేల పిడకలతో 1000 అడుగుల భారీ భోగి దండను తయారు చేశారు గ్రామస్థులు. ఆ ఊళ్లోని విశ్వనాథ రాజు కుటుంబం.. స్థానికులతో కలిసి ఆవు పేడతో 20 రోజుల పాటు శ్రమించి ఈ హారాన్ని తయారు చేసింది. తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసేందుకు గత ఆరేళ్లుగా భారీ భోగి దండలను గ్రామస్థులు తయారు చేస్తున్నారు. ఆరేళ్ల క్రితం 400 అడుగులతో మొదలైన భోగి దండ తయారీ నేడు 1000 అడుగులకు చేరిందని ఆ ఊరి ప్రజలు వివరించారు. సుమారు అర కిలోమీటర్ మేర ఉన్న ఈ భారీ భోగి మాలను గ్రామస్థులతో కలిసి విశ్వనాథరాజు కుటుంబ సభ్యులు భోగి మంటలో వేశారు. ఈ మాలను మంటలో వేసేందుకు తరలివచ్చిన వారితో ఈ ఊళ్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రస్తుతం ఈ భారీ భోగి దండ జిలాల్లో చర్చనీయాంశంగా మారింది.14 వేల పిడకలతో.మరోవైపు..నెల్లూరు జిల్లాలో పెద్దఎత్తున భోగి సంబరాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన భోగి సంబరాల్లో మంత్రి నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజలతో కలిసి భోగి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో తులతూగాలని మంత్రి ఆకాంక్షించారు. విజయవాడలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివాన్ గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత వైభవోపేతంగా భోగి సంబరాలు నిర్వహించారు. అటు ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి.తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజ కవర్గం నారావారిపల్లెలో భోగి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వగ్రామం సొంత ఇంటి వద్ద భోగి పండుగ నేపథ్యంలో టెంకాయ, అరటి ఆకులతో ప్రత్యేక తోరణాలతో అలంకరించారుకాకినాడ జిల్లా పిఠాపురం జై గణేశ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో 14 వేల ఆవు పిడకలతో భోగిమంట వేశారు. ఆలయం నుంచి మేళ తాళాలు, తప్పెటు గూళ్లు, గంగిరెద్దులు, హరిదాసుల సంకీర్తనలతో కోటగుమ్మం సెంటర్ వద్ద భోగి మంట వేశారు. ఆలయ అర్చకులు మైలవరపు రామకృష్ణ భోగి మంట వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

# ఈ సంక్రాంతి సర్వైశ్వర్యం, సమృద్ధి ప్రసాదించాలి



**అమరావతి, జనవరి 14:** రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సౌభాగ్యాన్ని అందించాలని సోషల్ మీడియా 'ఎక్స' వేదికగా పవన్ ఆకాంక్షించారు. సంక్రాంతి అనగానే మన మదిలో మెదిలేది.. భోగి మంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్త దుస్తులు, పిండి వంటలు అని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో పల్లెలు పండుగ శోభతో కళకళలాడుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం రాకతో ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదని డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు.శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఇటువంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతి పండుగ నాడు ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని పవన్ కోరారు. 'మహా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ సంక్రాంతి తెలుగు వారందరికీ సర్వైశ్వర్యం, సమృద్ధి, శుభమంగళాలను ప్రసాదించాలని ఆ సర్వేశ్వరుడిని వేడుకుంటున్నానని చెబుతూ.. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు' అని పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.భోగి భోగ, భాగ్యాలు అందించాలి: మంత్రి నిమ్మలరాష్ట్ర ప్రజలకు భోగి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి నిమ్మల రామానాయుడు . రాష్ట్ర ప్రజలందరికీ భోగి భోగ, భాగ్యాలు అందించాలని ఆకాంక్షించారు. మన తెలుగు సంప్రదాయాలను యువత కొనసాగించాలని కోరారు. కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో గ్రామీణ ప్రాంతాలు సంక్రాంతి శోభతో విరాజిల్లుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన నుంచి విముక్తి పొంది నేడు సుఖ సంతోషాలతో ప్రజలు సంక్రాంతి పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు(పాలనలో ఇరిగేషన్ రంగం గాడిలో పెట్టడంతో ప్రతి ఎకరానికి సాగు నీరందుతోందని తెలిపారు. ఇబ్బందులు లేని వ్యవసాయాన్ని అన్నదాతలు చేస్తున్నారని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.

# పండగ వేళ గుడ్ న్యూస్.. ఖాతాలు చెక్ చేసుకోండి



**అమరావతి, జనవరి14:** సంక్రాంతి పండగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూటమి ప్రభుత్వం (బుధవారం) చెల్లించింది. దీంతో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల ఖాతాల్లో భారీగా నగదు జమవుతోంది. దాంతో ఆయా ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. అలాంటి వేళ ఏపీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు స్పందించారు. పోలీసులకు రావాల్సిన సరెండర్ లీవులు, డీఏ ఎరియర్లను ప్రభుత్వం విడుదల చేసిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈసారి సంక్రాంతి పండుగను తామందరం చాలా సంతోషంగా జరుపుకుంటామని చెప్పారు.గతంలో సీఎం చంద్రబాబును కలిసి సరెండర్ లీవులకు సంబంధించిన నగదు విడుదల చేయాలని కోరగా.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. తమకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పోలీసులు అందరి తరఫున కృతజ్ఞతలతోపాటు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఏపీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు. అలాగే ఈ నిధులు విడుదలకు సహకరించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోమ్ మంత్రి అనితతోపాటు డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకి ఈ సందర్భంగా శ్రీనివాసరావు కృతజ్ఞతలు చెప్పారు.సంక్రాంతి పండగవేళ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులకు డీఏ, డీఆర్ ఎరియర్లు, సరెండర్ లీవులతోపాటు కాంట్రాక్టర్లకు పెండింగులో ఉన్న బిల్లులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దాంతో భోగి పండుగ రోజు ఈ నగదు బకాయిలు చెల్లించింది. నగదు ఖాతాల్లో జమ కావడంతో వారంతా ఆనందంలో ఉన్నారు.డీఏ, డీఆర్ఏ ఎరియర్స్ నిమిత్తం ఒక్కో ఉద్యోగి, పోలీసుల ఖాతాల్లో రూ.70 నుంచి రూ.80 వేల వరకు నగదు జమ అవుతుంది. పండగ పూట డీఏ, డీఆర్ఏ బకాయిలు జమ కావడంతో ఉద్యోగులతోపాటు రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలు ఆనందంలో మునిగిపోయాయి. సుమారు 5.70 లక్షల మంది ఖాతాల్లో ఈ నిధులను ఆర్థిక శాఖ జమ చేస్తోంది. ప్రభుత్వానికి, సీఎంకు ఉద్యోగ సంఘాలు సైతం కృతజ్ఞతలు తెలియజేశాయి.

# కూటమి పాలనలో పేదల చేతుల్లో డబ్బులు లేక సంక్రాంతి వెలవెల



**అమరావతి :** వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా సెల్వమణి ఏపీ ప్రజలకు భోగి , సంక్రాంతి ఈ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ' పాతదాన్ని దహనం చేసి కొత్తదాన్ని ఆహ్వానించే భోగి పండుగ, మన జీవితాల్లోని చెడును, బాధలను కూడా దహనం చేసి కొత్త వెలుగులు, కొత్త ఆశలు, కొత్త ప్రారంభాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.నగరి నియోజకవర్గంలోని తన నివాసంలో బుధవారం భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ జగం హయంలో పేదలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అన్నింటిని నిలిపివేశారని ఆరోపించారు. పేదల చేతుల్లో డబ్బులు లేక ఏ పండుగను ఆనందంగా జరుపుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.కొత్త సంవత్సరంలో మొదటి పండుగ సంక్రాంతికి రైతన్నలకు పంట చేతికొచ్చి చేతినిండా డబ్బులు ఉండే పండుగ అని అన్నారు. అందుకు భిన్నంగా రైతన్నలకు రబీకి ఆర్థిక సహాయం అందక పోవడం ప్రభుత్వం ఇస్తామన్న రూ. 40 వేలలో కేవలం రూ.10 వేలు మాత్రమే అందించడం , వర్షాలతో నష్టపోయిన రైతన్నలకు పరిహారం అందకపోవడంతో పండుగను సంతోషంగా జరుపుకోవడం లేదని ఆరోపించారు.వైఎస్సార్, వైఎస్ జగన్ హయాంలో రైతులు ఎంతో సంతోషంగాఉండేవారని పేర్కొన్నారు. వైద్యరంగాన్ని ప్రైవేట్‌పరం చేయడాన్ని నిరసిస్తూ జీవోలను రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు భోగి మంటల్లో దగ్ధం చేశారని వెల్లడించారు. నగరి నియోజకవర్గంలో అత్యధికంగా చేనేత కార్మికులు ఉన్నారని, వీరికి ఉచితంగా కరెంట్ ఇవ్వాలని, పవర్‌లూమ్‌లకు కరెంట్ చార్జీలను తగ్గించాలని రోజా డిమాండ్ చేశారు.

# పవన్ కళ్యాణ్ వల్లే ఆ పేరు వచ్చింది.. అంబటి రాంబాబు డ్యాన్స్ చూశారా.!



**గుంటూరు జనవరి 14:** సంక్రాంతి అంటే.. గుంటూరులో మామూలుగా ఉండదు. ఎందుకంటే అక్కడుంది అంబటి రాంబాబు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో భోగి పండుగ వైభవంగా జరిగింది. తెల్లవారు జాము నుంచే కాముడి దహనం చేశారు. ఈ వేడుకలకు పట్టణంలోని పలుప్రాంతాల నుంచి జనం తరలివచ్చారు. ముఖ్యంగా రాంబాబు డ్యాన్స్ కోసం అంతా ఎదురుచూశారు. అక్కడకు వచ్చిన మాజీ ఎంపీ మోదుగులతో కలిసి అంబటి కాసేపు స్టెప్పులేశారు. అయితే తన డ్యాన్సు అప్పుడే కాదు.. ఇకముందు చూపిస్తా అని అప్పుడే చెప్పారు అంబటి. అన్నట్లుగానే ఫుల్లుగా ప్రిపేర్ అయ్యి వచ్చి.. ఓ మంచి కొరియోగ్రాఫ్ చేసి చూపించారు. లయబద్ధంగా స్టెప్పులు వేస్తూ అంబటి సంబరాలు చేసుకున్నారుసంక్రాంతి అంటే నేనే అంటున్నారు అంబటి రాంబాబు. ఈ సంప్రదాయం ఇప్పటిది కాదు.. చాలా రోజుల నుంచి కొనసాగిస్తూ వస్తున్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక అంబటి రాంబాబు డ్యాన్సులు ఇంకా ఫేమస్ అయ్యాయి. అప్పటి నుంచి తన స్టెప్పులతో అందర్నీ ఆకట్టుకుంటూ వస్తున్నారు అంటి. ఈ మూడు బాక్సుల్లో చూడొచ్చు అంబటి స్టెప్పులు. అప్పుడు సత్తెనపల్లి నియోజకవర్గంలో ఉండేవారు.. ఇప్పుడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. భోగి మంటల్లో ఈ ప్రభుత్వం ఇచ్చిన జీవోలను దహనం చేశామన్నారు మాజీ మంత్రి అంబటి. ముఖ్యంగా ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి ఇచ్చిన జీవోలను కాల్చేశామన్నారు. అయితే తనకు సంబరాల రాంబాబు అనే పేరు రావడానికి కారణం పవన్ కల్యాణే అన్నారు.

# జగన్‌కు సద్బుద్ధి ప్రసాదించాలని దేవుణ్ని కోరుకున్నా



**అమరావతి, జనవరి 14:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై మంత్రి సవిత వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జగన్‌కు సద్బుద్ధి ప్రసాదించాలని దేవుణ్ని కోరుతున్నానని ఆమె అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పట్టాలు ఎక్కుతున్న వేగాన్ని తట్టుకోలేక జగన్ విష ప్రచారానికి దిగజారుతున్నారని విమర్శించారు.మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను జగన్ అడ్డుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ప్రపంచ దేశాలు ఆంధ్రప్రదేశ్ వైపు ఆసక్తిగా చూస్తున్నాయని, కేవలం భారతదేశం మాత్రమే కాకుండా విదేశాల నుండి కూడా పెట్టుబడులు రాష్ట్రంలోకి వచ్చి చేరుతున్నాయని చెప్పారు.అక్రమ కేసుల్లో చిక్కుకున్న చంద్రబాబు "కడిగిన ముత్యంలా" బయటకు రావడం రాష్ట్ర ప్రజలకు సంతోషాన్ని ఇచ్చిందని ఆమె అభిప్రాయపడ్డారు. అప్పటి చంద్రబాబు అరెస్ట్‌ను ప్రపంచం ఖండించిందని, ఆయనపై ప్రజలకు నమ్మకం పుష్కలంగా ఉందని తెలిపారు.సవిత మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సమయంలో చంద్రబాబుకు అనుకూలంగా వచ్చిన తీర్పు ప్రతి ఒక్కరికి ఆనందాన్ని నింపిందని అన్నారు. అయితే, జగన్‌కు సవాల్ విసురుతూ, దమ్ముంటే కనీసం ఒక కేసులో అయినా నిర్దోషిగా బయటపడాలని ఆమె ప్రశ్నించారు. చివరగా, పండుగ సమయంలో జగన్ పేరు కూడా ప్రస్తావించడం మంచిది కాదని వ్యాఖ్యానిస్తూ తన మాటలను ముగించారు.

# తేజ్ మకరసంక్రాతి విందుకు లాలూ మళ్లీ దగ్గరవుతున్న సంకేతాలు



**పాట్నా:** ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో తలెత్తిన విభేదాలు క్రమంగా చక్కబడుతున్నట్టు సంకేతాలు కనిపిస్తున్నాయి. బిహార్ ఎన్నికలకు ముందు పార్టీ నుంచి, ఫ్యామిలీ నుంచి లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ బహిష్కరణకు గురయ్యాడు. ఈ క్రమంలో మకర సంక్రాంతి సందర్భంగా తేజ్ ప్రతాప్ బుధవారంనాడు ఏర్పాటు చేసిన 'దహీ-చురా' విందులో లాలూ పాల్గొన్నారు. గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ సైతం ఈ విందుకు హాజరయ్యారు.దీనికి ఒకరోజు ముందు మంగళవారంనాడు పాట్నాలోని తన తల్లి రబ్రీదేవి నివాసానికి తేజ్ ప్రతాప్ వెళ్లారు. లాలూ, రబ్రీ, తమ్ముడు తేజస్వి యాదవ్‌తో ఆయన భేటీ అయ్యారు. 'దహీ-చురా' విందుకు రావాలని ఆహ్వాన పత్రికలు అందజేశారు. వయోభారం, ఆరోగ్య సమస్యలతో కొద్దికాలంగా ఇంటిపట్టునే లాలూ ఉంటున్నారు. అయితే తేజ్ ఆహ్వానం మేరకు బుధవారం ఆయన నివాసానికి వెళ్లి విందులో పాల్గొన్నారు. దీనిపై మీడియా ప్రశ్నలకు లాలూ స్పందించలేదు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఘోర ఓటమి నేపథ్యంలో తేజ్‌తో తిరిగి కుటుంబ సంబంధాలు నెరపాలని లాలూ ఆలోచన కావచ్చనే ప్రచారం జరుగుతోంది.తేజ్ ప్రతాప్‌పై గత ఏడాది మేలో ఆర్జేడీ బహిష్కరణ వేటు వేసింది. 12 ఏళ్లుగా తాను ఓ అమ్మాయితో రిలేషన్‌లో ఉన్నట్టు ఫే?స్‌బుక్ పోస్టులో తేజ్ ప్రకటించడంతో లాలూ కుటుంబంలో చిచ్చు రేగింది. తేజ్‌ను ఆర్జేడీ నుంచి, కుటుంబం నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరిస్తున్నట్టు లాలూ ప్రకటించారు. దీంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో తేజ్ సొంతంగా జేజేడీ పార్టీని ఏర్పాటు చేసి పలువురు అభ్యర్థులను బరిలోకి దిగారు. అయితే ఆ పార్టీ అభ్యర్థులంతా ఓటమి పాలయ్యారు.డిప్యూటీ సీఎం విందుకు తేజ్‌కాగా, బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా మంగళవారంనాడు ఇచ్చిన మకర సంక్రాంతి విందుకు తేజ్ హాజరుకావడం కూడా పలు ఊహాగానాలకు తావిచ్చింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేలో తేజ్ చేరవచ్చనే ప్రచారం జరిగింది. ఇటు జేడీయూ సీనియర్ నేత రత్నేశ్ సదా సైతం మకర సంక్రాంతి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆయన మంత్రివర్గ సహచరులు పలువురు ఈ విందులో పాల్గొన్నారు.

# 19న మళ్లీ సీబీఐ విచారణకు విజయ్



**చెన్నై:** కరూర్ దుర్ఘటనపై ఈ నెల 19న టీవీకే నేత విజయ్‌మళ్ళీ సీబీఐ విచారణకు హాజరు కానున్నారు. సీబీఐ విచారణ కోసం ఇప్పటికే ఢిల్లీ వెళ్లిన విజయ్.. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే వున్న విషయం తెలిసిందే. సెప్టెంబరు 27న జరిగిన కరూర్ తొక్కిసలాట గురించి వారు అడిగిన ప్రశ్నలకు విజయ్ సమాధానాలిచ్చారు. సోమవారం సాయంత్రం 6.30 గంటలకు విచారణ ముగిసింది. మంగళవారం కూడా సీబీఐ విచారణ జరగాల్సి ఉన్న పరిస్థితులలో విజయ్ తరఫు న్యాయవాదులు సంక్రాంతి కారణంగా విచారణను పండుగ తర్వాత విచారణ కొనసాగించాలని కోరారు. అందుకు అంగీకరించిన సీబీఐ అధికారులు.. ఈ నెల 19న రావాలని సమన్లు జారీ చేసినట్లు సమాచారం.విజయ్ సీఎం కావాలని పాదయాత్ర...వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే గెలిచి ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్(ఎఱయిఖఎ) ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలని వేడుకుంటూ తెన్‌కాశి ప్రాంతానికి చెందిన ఆ పార్టీ కార్యకర్తలు, సినీ అభిమానులు తిరుచెందూర్‌కు పాదయాత్ర చేసేందుకు సన్నద్ధమయ్యారు. ప్రతియేటా సంక్రాంతి సందర్భంగా తూత్తుకుడి, తిరునల్వేలి, తెన్‌కాశి, విరుదునగర్ జిల్లాలకు చెందిన మురుగ భక్తులు తిరుచెందూరు సెంథిల్ ఆండవర్ ఆలయానికి పాదయాత్రగా వెళుతుంటారు.ఈ నేపథ్యంలో టీవీకే తెన్‌కాశి సెంట్రల్ జిల్లా కార్యదర్శి రాజప్రకాష్, కార్యకర్తలు, అభిమానులు కొద్ది రోజులకు ముందు పాదయాత్ర కోసం వ్రతాన్ని ప్రారంభించారు. గురువారం వీరందరూ తిరుచెందూరుకు పాదయాత్రగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు.

# కేరళ కూటమి రాజకీయాల్లో రసవత్తర మలుపు

**కేరళ:** ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళలో 'కూటమి' రాజకీయాలు రసవత్తర మలుపు తిరిగాయి. ప్రస్తుతం 'వామపక్ష ప్రజాస్వామిక కూటమి' (ఎల్‌డీఎఫ్)లో ఉన్న కేరళ కాంగ్రెస్ (ఎం) పార్టీ యూటర్న్ తీసుకుంది. మళ్లీ కాంగ్రెస్ సారథ్యంలోని ఐక్య ప్రజాస్వామిక కూటమి (యూడీఎఫ్)లో చేరే ప్రయత్నాలను మొదలుపెట్టింది. అధికార ఎల్‌డీఎఫ్ కూటమి సీఎం పినరయి విజయన్ సారథ్యంలో సోమవారం (జనవరి 12న) కేరళ రాజధాని తిరువనంతపురంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి కేరళ కాంగ్రెస్ (ఎం) అధినేత జోస్ కే మణి గైర్హాజరయ్యారు. దీనికి బదులుగా కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చల కోసం ఆయన దిల్లీకి వెళ్లడం హాట్ టాపిక్‌గా మారింది. షాకింగ్ అంశం ఏమిటంటే, ఈ పరిణామంపై ఐదుగురు కేరళ కాంగ్రెస్ (ఎం) ఎమ్మెల్యేలు తీరొక్క రకంగా స్పందించారు. దీంతో ఆ పార్టీలో చీలిక జరగబోతోందనే టాక్ మొదలైంది.'స్థానిక' ఎన్నికల దెబ్బకు పీచే ముడ్‌కేరళ కాంగ్రెస్ (ఎం) అధినేత జోస్ కే మణి ఇప్పుడు అకస్మాత్తుగా హస్తం పార్టీ వైపు ఎందుకు చూస్తున్నారు? అంటే దీనికి కొన్ని బలమైన కారణాలు ఉన్నాయి. 2025 డిసెంబరు 9 నుంచి 11 వరకు కేరళలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఈ పోల్స్‌లో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఘన విజయాలు అందుకుంది. రాష్ట్రంలోని మెజారిటీ గ్రామ పంచాయతీలు, బ్లాక్ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అది కైవసం చేసుకుంది. ఇక ఇదే సమయంలో రాష్ట్ర రాజధానిలోని తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ హస్తగతమైంది. అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన వేళ వచ్చిన ఈ ఫలితాలతో అధికార ఎల్‌డీఎఫ్ కూటమిలోని కేరళ కాంగ్రెస్ (ఎం) పార్టీ అధినేత జోస్ కే మణి పునరాలోచనలో పడ్డారు. తన పార్టీకి కంచుకోటలైన కొట్టాయం, ఇడుక్కి జిల్లాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో యూడీఎఫ్ కూటమి



సాధించిన ఫలితాలు ఆయనను ఆందోళనకు గురిచేశాయి. కొట్టాయంలోని 16 జిల్లా పంచాయతీలను యూడీఎఫ్ గెల్చుకోగా, 7 జిల్లా పంచాయతీలకే ఎల్‌డీఎఫ్ కూటమి పరిమితమైంది. ఇడుక్కిలోని 17 జిల్లా పంచాయతీల్లో 14 యూడీఎఫ్ ఖాతాలోకే చేరాయి. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం యూడీఎఫ్ కూటమిలో చేరడమే బెటర్ అనే నిర్ణయానికి జోస్ కే మణి వచ్చారు.కాంగ్రెస్ నుంచి పాజిటివ్ సిగ్నల్‌యూడీఎఫ్ కూటమిలో తిరిగి చేరే అంశంపై తొలుత కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీతో జోస్ కే మణి ఫోన్‌లో మాట్లాడారని తెలుస్తోంది. కొట్టాయం, ఇడుక్కి జిల్లాల్లోని కేరళ కాంగ్రెస్ (ఎం)కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే సీట్లను తమకే ఇవ్వాలనే ప్రతిపాదనపై సోనియాతో ఆయన చర్చించినట్లు సమాచారం. వీటితో పాటు పాలా అసెంబ్లీ స్థానాన్నీ తమ పార్టీకే కేటాయించాలని కోరినట్లు చెబుతున్నారు. ఈ అన్ని ప్రతిపాదనలకు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి జోస్ కే మణికి సానుకూల స్పందన వచ్చిందని అంటున్నారు. అందుకే సరిగ్గా జనవరి 12న ఎల్‌డీఎఫ్ కూటమి నిరసన కార్యక్రమం జరుగుతున్న రోజునే, కాంగ్రెస్ పెద్దలతో భేటీ కోసం దిల్లీకి జోస్ కే మణి పయనమయ్యారని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కేరళ కాంగ్రెస్ (ఎం) ఎమ్మెల్యేల్లో చీలిక?ఈ పరిణామంపై కేరళ కాంగ్రెస్ (ఎం)కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు భిన్న, విభిన్నంగా స్పందించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే జనవరి 12న ఎల్‌డీఎఫ్ కూటమి నిరసన కార్యక్రమంలో కేరళ కాంగ్రెస్ (ఎం) ఎమ్మెల్యే రోష్నీ అగస్టిన్ పాల్గొన్నారు. ఎల్‌డీఎఫ్ కూటమి సర్కారులో రాష్ట్ర మంత్రిగానూ ఉన్న ఆయన సోషల్ మీడియా వేదికగా సంచలన పోస్ట్ పెట్టారు. జనవరి 12 నిరసన కార్యక్రమంలో సీఎం పినరయి విజయన్‌తో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ, 'విల్ కంటిన్యూ' (కొనసాగుతా) అనే క్యాప్షన్‌ను రాశారు. అంటే ఎల్‌డీఎఫ్ కూటమిలోనే కొనసాగుతా అనే సిగ్నల్‌ను ఎమ్మెల్యే రోష్నీ అగస్టిన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తమ పార్టీ కూటమి మారదని స్పష్టం చేశారు. త్వరలో జరిగే ఎల్‌డీఎఫ్ సెంట్రల్ రీజియన్ జాతకు స్వయంగా తమ పార్టీ ( కేరళ కాంగ్రెస్- ఎం) అధినేత జోస్ కే మణి సారథ్యం వహిస్తారని అగస్టిన్ వెల్లడించారు. కేరళ కాంగ్రెస్ (ఎం)కు చెందిన మరో ఎమ్మెల్యే ప్రమోద్ నారాయణ్ సైతం రోష్నీ అగస్టిన్ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. ఇంకో ఇద్దరు కేరళ కాంగ్రెస్ (ఎం) ఎమ్మెల్యేలు సెబాస్టియన్ కులథున్కల్, జాబ్ మైఖేల్‌లు యూడీఎఫ్‌లో చేరడమే బెటర్ అని అభిప్రాయపడ్డారు. ఈ పార్టీకి చెందిన ఇంకో ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ఎన్ జయరాజ్ ఈ పరిణామాలపై మౌనం వహించారు. దీంతో కేరళ కాంగ్రెస్ (ఎం)లో ఏం జరుగుతుందో ఎవరికీ అంతుచిక్కడం లేదు.

# ఛత్తీస్‌గఢ్‌లో 29 మంది మావోయిస్టుల లొంగుబాటు



**ఛత్తీస్‌గఢ్ :** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుధ్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుధ్రాపై రూ.2 లక్షల రివార్డు ఉందిమావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు.

# లాలూ తేజస్వీని ఇంటికెళ్లి కలిసిన తేజ్ ప్రతాప్ బహిష్కరణ తర్వాత ఇదే తొలిసారి

**బిహార్ :** రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం జరిగింది. మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌ను తన పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ ఇంటికి వెళ్లి స్వయంగా కలిశారు. తండ్రితోపాటు తల్లి రబ్రీ దేవీ, సోదరుడు తేజస్వీ యాదవ్‌ను కూడా తేజ్ ప్రతాప్ కలిశారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే గతేడాది తేజ్ ప్రతాప్‌ను ఇంట్లో నుంచి బహిష్కరించిన తర్వాత ఆయన, లాలూ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని కలవడం ఇదే తొలిసారి. దీంతో ఇది రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఎందుకు కలిశాడంటేబిహార్‌లో మకర సంక్రాంతి పండుగ సందర్భంగా 'దహి చుడా' (అటుకులు, పెరుగు, బెల్లంతో చేసే బిహార్ సంప్రదాయ తీపి వంటకం) కార్యక్రమం జరుపుకోవడం అక్కడి ప్రజలకు ఆనవాయితీ. ఇందులో భాగంగానే తన నివాసంలో బుధవారం (జనవరి 14న) ఏర్పాటు చేయనున్న 'దహి చుడా' కార్యమానికి ఆహ్వానించేందుకు లాలూ ఇంటికి తేజ్ ప్రతాప్ వెళ్లారు. ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా లాలూతోపాటు కుటుంబ సభ్యులను తేజ్ ప్రతాప్ కోరారు. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సైతం ఆయన అందించారు. ఈ ఫొటోలను తేజ్ ప్రతాప్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'నా తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్, తల్లి రబ్రీ దేవీని వారి నివాసంలో కలిసి



ఆశీర్వాదం తీసుకున్నాను. నా సోదరుడు తేజస్వీ యాదవ్?ను కూడా మర్యాదపూర్వకంగా కలిశాను. మరక సంక్రాంతి సందర్భంగా బుధవారం నా నివాసంలో ఏర్పాటుచేయనున్న 'దహి చుడా' విందుకు నా కుటుంబ సభ్యులను ఆహ్వానించాను. అలాగే నా ముద్దుల మేనకోడలు కాత్యాయనిని నా ఒళ్లో ఆడించాను' అని తేజ్ ప్రతాప్ యాదవ్ ఎక్స్?లో రాసుకొచ్చారు.చీణూ నేతలకు ఆహ్వానంతేజ్ ప్రతాప్ యాదవ్ ఈ కార్యక్రమానికి ఇప్పటికే ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హాతోపాటు ఎన్డీయే నాయకులను ఆహ్వానించారు. దీంతో ఆయన తన తండ్రి లాలూ ప్రసాద్?ను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తారా లేదా అనే దానిపై తీవ్ర చర్చ జరిగింది. కాగా, తాజా పోస్ట్?తో ఈ చర్చలకు ఫుల్?స్టాప్ పడింది. అయితే ఈ విందుకు లాలూ హాజరవుతారా? అనేది చూడాలి!ఎందుకు బహిష్కరించారంటేకల కు ముందు తేజ్ ప్రతాప్ యాదవ్ సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. ఈ పోస్ట్?లో ఆయన ఒక మహిళతో సన్నిహితంగా ఉన్నట్లు కనిపించింది. అందులో ఉన్న మహిళతో 12 సంవత్సరాలుగా సంబంధంలో ఉంటున్నట్లు రాసి ఉంది. అయితే తన ఖాతా హ్యాక్?కు గురైందంటూ తేజ్ ప్రతాప్, ఈ పోస్ట్?ను నిమిషాల్లోనే డిలీట్ చేశారు. ఇది బిహార్ రాజకీయాల్లో తీవ్ర కలకరం రేపింది. లాలూ కుటుంబపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. దీంతో తేజ్? ప్రతాప్?ను పార్టీతోపాటు తమ కుటుంబం నుంచి కూడా బహిష్కరిస్తున్నట్లు లాలూ ప్రకటించారు.


# డీకే శివకుమార్ ఎక్స్‌లో పెట్టిన ఆ పోస్టు సీఎం మార్పు గురించేనా



**కర్ణాటక:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కర్ణాటక పర్యటనతో ఆ రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి చర్చనీయాంశమైంది. సిద్ధరామయ్య ను తప్పించి డీకే శివకుమార్ కు సీఎం పగ్గాలు అందిస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తన ఎక్స్ ఖాతాలో చేసిన పోస్ట్ ఆ ప్రచారానికి మరింత చేకూర్చుతోంది.'ప్రయత్నాలు విఫలమైనా.. ప్రార్థనలు ఎన్నటికీ విఫలం కావు' అంటూ డీకే తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. దాంతో ఆ పోస్టు రాష్ట్రంలో సీఎం మార్పును ఉద్దేశించేనని, ఆ విషయాన్నే ఆయన తన పోస్టులో పరోక్షంగా తెలియజేశారని ఊహాగానాలు మొదలయ్యాయి. కాగా రాహుల్‌గాంధీ మంగళవారం మైసూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితర నేతలతో ఆయన కొద్దిసేపు మాట్లాడారు. రాష్ట్రంలో అధికార పంపిణీ వ్యవహారంపైనే వారు చర్చించినట్లు తెలుస్తోందిఈ అంశంపై స్పష్టతనివ్వాలనే ఈ సందర్భంగా సీఎం సిద్ధరామయ్య రాహుల్ గాంధీని కోరినట్లు సమాచారం. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్లపాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే ఈ ఊహాగానాలను ఖండిస్తూ ఐదేళ్లు తానే సీఎంగా ఉంటానని సిద్ధరామయ్య పలుమార్లు స్పష్టంచేశారు. అదే సమయంలో ముఖ్యమంత్రి పదవి చేపట్టాలనే ఆశ తనకు ఉందనే అర్థం వచ్చేలా డీకే కూడా వ్యాఖ్యలు చేశారు.


# మకర జ్యోతి దివ్యదర్శనం

**శబరిమల:** అయ్యప్ప స్వామి క్షేత్రం.. శరణుఘోషతో మారుమోగుతోంది. శబరిమల కొండపై కొలువైన అయ్యప్ప దివ్యరూపాన్ని దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తజనం కొండకు చేరింది. పంచగిరులపై అత్యంత పవిత్రమైన 'మకరవిలక్కు' (మకరజ్యోతి) దర్శనానికి సమయం ఆసన్నమైంది. బుధవారం సాయంత్రం దివ్య జ్యోతి రూపంలో పొన్నంబలమేడపై మకర జ్యోతి రూపంలో భక్తులకు అయ్యప్ప దర్శనం కలగనుంది. ఈ అద్భుత ఘట్టాన్ని కనులారా వీక్షించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు శబరిమలకు పోటెత్తారు. ఆంక్షలు అమలులో ఉన్న కారణంగా శబరిమల కొండపైకి 40 వేల మంది భక్తులను మాత్రమే అనుమతిచ్చారుబుధవారం మధ్యాహ్నం 3:13 గంటలకు మకర సంక్రాంతి పుణ్యకాలం ప్రారంభం కానుంది. ఈ సమయంలో స్వామివారికి మేల్ శాంతులు, తంత్రిలు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. జనవరి 12 న పందళం రాజప్రసాదం నుంచి బయలుదేరిన స్వామివారి పవిత్ర ఆభరణాలు నేటి సాయంత్రం 4:30 నుంచి 5:20 నిమిషాల ప్రాంతంలో సన్నిధికి చేరుకుంటాయి. ఈ



ఆభరణాలను అయ్యప్ప స్వామికి అలంక రించి మహాదీపారాధన నిర్వహిస్తారు తంత్రులు. సాయంత్రం దీపారాధన అనంతరం, పొన్నంబలమేడు కొండపై మకరజ్యోతి మూడుసార్లు దర్శనమివ్వనుంది. సాయంత్రం 6:30 నుంచి 6:45 మధ్య మహా అద్భుత దృశ్యం మకర జ్యోతి దర్శనం ఆవిష్కృతం కానుంది. మకరజ్యోతి దర్శనం సందర్భంగా సన్నిధానం, పంబ, శబరిమల కొండ, నీలిమల ప్రాంతాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు. ఆలయంలో రద్దీ దృష్ట్యా బుధవారం ఉదయం 10 గంటల తర్వాత పంబ నుంచి సన్నిధానానికి భక్తులను అనుమతించడం లేదు.దివ్య జ్యోతి దర్శనం ఆ తొమ్మిది ప్రాంతాల నుంచేప్రతీ ఏడాది మకర సంక్రాంతి రోజున శబరిమల కొండలకు ఎదురుగా ఉన్న పొన్నాంబల మేడుపై మకరజ్యోతిని వెలిగిస్తారు. ఈ అద్భుతమైన ఘట్టాన్ని వీక్షించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు మాలధారణతో.. తలపై ఇరుముడితో శబరిమలకు చేరకుంటారు. మకరవిలక్కు (మకరజ్యోతి) పర్వదినం సందర్భంగా కొండపై నుంచే ఆ దివ్య రూపాన్ని దర్శించుకోవాలని తాపత్రయ పడుతుంటారు భక్తులు. పంచగిరులపై ఆ క్షణం కోసం ఉత్కంఠంగా ఎదురు చూస్తారు భక్తులు. అయితే పంచగిరులైన నీలిమల, కరిమల, శబరిమల , అప్పాచిమేడు , అలుదామేడు ప్రాంతాల్లో ఈ తొమ్మిది ప్రాంతాల నుంచే ఆ దివ్య జ్యోతి దర్శనం స్పష్టంగా కనిపిస్తుంది.

# 'ఇరాన్‌ను విడిచి వెళ్లండి, ప్రయాణ పత్రాలు సిద్ధంగా ఉంచుకోండి



**టెహ్రాన్:** ఇరాన్‌లో నిరసనలు తీవ్రమయ్యాయి. మరణించిన వారి సంఖ్య 2,500 దాటింటి. ఈ నేపథ్యంలో టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం భారత పౌరులను తాజాగా హెచ్చరించింది. వీలైనంత త్వరగా ఇరాన్‌ను విడిచి వెళ్లాలని సూచించింది. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న భారతీయ పౌరులైన విద్యార్థులు, యాత్రికులు, వ్యాపారులు, పర్యాటకులు వాణిజ్య విమానాలతో సహా అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా బయలుదేరాలని కోరింది. అలాగే ప్రయాణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించింది. ఏదైనా సహాయం కోసం భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని కోరింది.కాగా, ఇరాన్‌లోని భారత పౌరులంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని భారత రాయబార కార్యాలయం సూచించింది. నిరసనలు లేదా ప్రదర్శనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని పేర్కొంది. సంప్రదింపుల కోసం అత్యవసర హెల్ప్‌లైన్‌లు ఏర్పాటు చేసింది.మరోవైపు ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయంలో ఇంకా నమోదు చేసుకోని భారతీయ పౌరులు లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరింది. ఇరాన్‌లో ఇంటర్నెట్ అంతరాయాల కారణంగా నమోదు చేసుకోలేకపోతే, భారత్‌లోని కుటుంబ సభ్యులు ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని పేర్కొంది.

# టీఎంసీ పిటిషన్‌ను డిస్పోజ్ చేసిన కోల్‌కతా హైకోర్టు

**కోల్‌కతా:** ఐ-ప్యాక్ సంస్థపై ఇటీవల జరిపిన దాడుల్లో తమ పార్టీ ఫైళ్లు, ఎన్నికలకు సంబంధించిన డేటాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ (సీజ్ చేసిందంటూ తృణమూల్ కాంగ్రెస్ () వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు బుధవారం నాడు డిస్పోజ్ చేసింది. సుప్రీంకోర్టులో ఇదే తరహా పిటిషన్ వేసినట్టు ఈడీ చెప్పడంతో ఆ సంస్థ వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఈడీ వేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం గురువారం నాడు విచారణ జరుపనుంది.టీఎంసీకి సంబంధించిన ఎలాంటి డేటాను తాము సీజ్ చేయలేదని కోల్‌కతా హైకోర్టులో విచారణ సందర్భంగా ఈడీ తెలిపింది. కస్టడీలోకి తీసుకోని సామగ్రిని సురక్షితంగా ఉంచాలనడం ఏమిటని ప్రశ్నించింది. ఇది డేటా భద్రతకు సంబంధించిన అంశమే అయితే ఇందుకు సంబంధించిన విజ్ఞప్తిని తాము కట్టుబడి ఉంటామని, ఈడీ ఎలాంటి డేటాను స్వాధీనం చేసుకోలేదని, ఇందుకు భిన్నంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీనే ఆ డేటా తీసుకువెళ్లారని తెలిపింది. తమ తనిఖీలతో తృణమూల్ కాంగ్రెస్‌కు అసలు సంబంధమే లేదని వివరించింది. కాగా, ఎన్నికలకు సంబంధించిన తమ పార్టీ డేటాను ఈడీ సీజ్ చేసినందున ఆ డేటాకు భద్రత కల్పించాలని





కోర్టును టీఎంసీ కోరింది.ఈడీ దాడులుతృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త, ఐ-ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ ఇటీవల దాడులు జరిపింది. దీంతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించిన పేపర్లు, పార్టీ ఎన్నికల వ్యూహాలకు సంబంధించిన సమాచారం కలిగిన కంప్యూటర్ హార్డ్ డ్రైవ్‌లు, కీలకమైన డిజిటల్ మెటీరియల్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఈడీ ప్రయత్నించినట్టు ఆమె ఆరోపించారు. మమతా బెనర్జీ చర్యను బీజేపీ తీవ్రంగా ఖండించింది. లీగల్ ఇన్వెస్టిగేషన్‌ను రాజకీయ అంశంగా చేసుకుని రాజ్యాంగ సంస్థలు, చట్టబద్ధ పాలనను బలహీన పరిచేందుకు సీఎం ప్రయత్నించినట్టు ఆరోపించింది. దర్యాప్తు సంస్థల వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ఎలాంటి చర్యలనైనా తాము తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది. ఇలాంటి చర్యల వల్ల సంస్థల విశ్వసనీయతకు భంగం కలుగుతుందని పేర్కొంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సంక్రాంతితోనే ఉత్తరాయణం ప్రారంభం !

కాలగమనంలో మార్పును సూచించేదే సంక్రాంతి. చలికాం ముగిసిపోయి..వెచ్చని అడుగులు పడుతున్నాయన్న సంకేతం ఇచ్చేదే సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయంనం నుంచి ఉత్తరాయణంలోకి పయనించేది కూడా సంక్రాంతి నుంచే. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణాన్ని దేవతలకు సంబంధించిన కాలంగా పరిగణిస్తారు. అందుకే ఈ కాలాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజు నుంచి వివాహం, గృహప్రవేశం, నామకరణం, కొత్త వ్యాపారం వంటి ఇతర శుభ కార్యాలపై ఉన్న నిషేధం కూడా తొలగిపోతుంది. హిందువుల పండుగలు అన్నీ కానుగతిని బట్టి నిర్ణయించినవే. ఇందులో శాస్త్రీయతో పాటు, బలమైన సందేశం ఉంది. పండగల వైశిష్ట్యం అంతాఇంతా కాదు. ప్రతి పండగ వెనక పరమార్థం ఉంది. వాటిని ఆరించే విధంగా చేస్తున్నవే పండగలు. సంక్రాంతి పండగ తెలుగు వారికి పెద్ద పండగే అయినా...దేశంలోని పలు ప్రాంతాల్లో దీనిని పలు రకాలుగా జరుపు కుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పండుగని సూర్యుడు రాశి మార్పు ఉత్తరాయణం ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ఇదే రోజున శ్రీమహావిష్ణువుకు అంకితం చేసిన షట్తిల ఏకాదశి అరుదైన కలయిక ఏర్పడుతోందని చెబుతున్నారు పండితులు. ఈ ప్రత్యేక యోగంలో చేసే పవిత్ర స్నానం, దానధర్మాలు, పూజలు మామూలు రోజులు చేసే పూజాఫలం కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యాన్ని ఇస్తుందని నమ్ముతారు. షట్తిల ఏకాదశి ఉండటం వల్ల ఈరోజుకు మరింత విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడింది. తెలుగు రాష్టాల్లో మకర సంక్రాంతి పండుగకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. హిందువులు ఈ సంక్రాంతి పండుగని పెద్ద పండుగగా జరుపుకుంటారు. అంతే కాకుండా ఆధ్యాత్మిక శుద్ధి, నూతన శక్తికి సంబంధించిన పండుగగా పరిగణిస్తారు. ఈ పండుగ వేళ పవిత్ర స్నానాలు, దానధర్మాలు, పూజలు, సూర్యారాధన వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణం ప్రారంభిస్తాడు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం మకర సంక్రాంతి రోజు చేసే దానధర్మాలు, పుణ్య కార్యాలు, పరిహారాలు ఏడాది పొడవునా సుఖశాంతులు, సిరిసంపదలు, శ్రేయస్సు కలిగిస్తాయని నమ్మకం. ఈ సంక్రాంతి పండుగ రోజు సాధారణంగా ఇరుగు పొరుగు వారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇస్తారు. సంక్రాంతి పండుగ, మకర సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు.. గొబ్బెమ్మలకు.. హరిదాసుల పాటలకు.. బసవన్నల ఆటలకు.. నువ్వుల మిఠాయిలకు.. గాలిపటాలు ఎగరేయడానికి ఇలా ఎన్నో సంబరాలకు ప్రసిద్ధి. ఈ సంక్రాంతి పండుగను పంటల పండుగ అని.. అలాగే మార్పు తీసుకొచ్చే పండుగ అని కూడా అంటారు. అలాగే ఈ పండుగలు అనేవి మన వర్తమాన, భవిష్యత్తులను గుర్తుచేస్తూ.. స్పృహతో మలచుకోవాలి అనే విషయాలను గుర్తుచేస్తాయి. అంతే కాకుండా ఈ సంక్రాంతి పండుగ రోజున సూర్య భగవానుడిని నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యాలు సమర్పించడం వల్ల ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని పండితులు చెబుతారు. వేకువజామున లేచి తలంటుకుని స్నానం చేసి సూర్యభగవానుడికి నమస్కరించి అర్ఘ్యం వదలాల్సి ఉంటుంది. అంటే ఈ పండుగ రోజుల్లో స్నానం చేయకపోతే కనుక 7 జన్మల పాటు రోగాల బారిన పడి నిర్ధనుడై జీవిస్తాడని శాస్త్రంలో చెప్పారు. కాబట్టి పవిత్రమైన సూర్య సంక్రమణం సమయంలో స్నానం చేయడం ఎంతో శుభప్రదం. ఈ పండుగ మూడు రోజులు ఎంత పని ఉన్నా ఎలా ఉన్నా స్నానం మాత్రం తప్పకుండా చేసి శుచిగా ఉండాలి.ముఖ్యంగా ఈ మూడు రోజులు తెల్లవారు జామున నిద్రలేచి సూర్యోదయం వేళ స్నానం చేసి సూర్య నమస్కారం చేస్తే ఎంతో పుణ్యప్రదం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ



రోజుల్లో ఆచరించే పూజలు, నోములు,బొమ్మల కొలువు ఎంతో ఆనందంతో పాటు సర్వ శుభాలను కలగజేస్తాయని నమ్మకం కలుగుతుంది.పంచభూతాలలో పరమాత్మను దర్శించగలిగి, జ్ఞానమనే చీకటి నుంచి వెలుగు మార్గాన పయనమే సంక్రాంతి సూర్యదేవుడికి ఫలపుష్పాదులను సమర్పించి పూజిస్తారు. సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వచ్చినా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలం పుణ్నపదమని నమ్మకం.ధనుర్మాసంలో వానలు తగ్గి భూమి పొడిగా ఉంటుంది. ఆవుపేడ కలిపిన నీటిని చల్లి ముగ్గులు పెడితే కంటికి ఇంపుగా ఉండడమే కాకుండా పురుగులు, విష కీటకాలు ఇంట్లోకి రావు. సున్నంతో పెట్టిన ముగ్గులు, గడపలు, గొబ్బెమ్మలకు పెట్టిన పసుపు కుంకుమలు ఇంటికి శోభనివ్వడమే కాకుండా పసుపు సూక్మజీవు లను నశింపజేస్తుంది. హరిదాసులు, నందీశ్వరుడినే నాట్యమాడించే గంగిరెద్దుల వారు ఇచ్చినది తీసుకుని సంతృప్తిగా వెళ్లడం దానగుణాన్ని పెంపొందిస్తుంది. క్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, సన్నిహితుల కోసం సంప్రదాయ వంటలు తయారు చేస్తారు. సాధారణంగా సంక్రాంతి నైవేద్యాలలో కట్టుపొంగలి, చక్కెర పొంగలి ఉంటాయి. పొంగలిలో ఉపయోగించే పెసరపప్పు, మిరియాలు, జీలకర్ర, అల్లం శ్లేష్మాన్ని



పోగొట్టి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. నెయ్యి శరీరానికి పుష్టిని, ఎముకలకు బలాన్ని ఇస్తుంది. తెల్లవారు జామునే లేవడం, స్నానం, భగవంతుని ప్రార్థించడం, పూజ, నైవేద్యాలు, ఆరోగ్య కారకం. పార్వతి దేవి శివుని భక్తగా పొందడానికి తపన్సు చేసి పూజించి.. పెనరపప్పు, బియ్యం, నెయ్యి కలిపి వండిన పొంగలిని వివేచన చేసినట్లు పురాణ కథనం.

# పడిపోయిన టమోటా ధరలు



**• మదనపల్లె మార్కెట్‌లో**
**కిలో 25కే విక్రయం**

**మదనపల్లె,జనవరి14:**మదనపల్లెలో కిలో టమోటా రూ.25కు పడిపోయాయి. మంగళ వారం మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌కు 90 మెట్రిక్ టన్నుల టమోటా మాత్రమే వచ్చాయి. వాటిలో పది కిలోల మొదటి రకం టమోటాలు రూ.250, రెండో రకం రూ.230, మూడో రకం రూ.200లతో వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేశారని మార్కెట్ సెక్రటరీ జగదీష్ తెలిపారు. పదిరోజుల క్రితం కిలో టమోట రూ.50 పలుకగా, వారం రోజులుగా రేట్లు రోజు రోజుకు తగ్గు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పతనం కావడంతో కనీసం పంటలు వేసేందుకు ఖర్చు చేసిన పెట్టుబడి కూడా రావడం లేదని, ధరలు ఇలాగే కొనసాగితే వ్యవసాయం చేయకుండా మానేయడమే మేలని రైతులు అంటున్నారు. మార్కెట్ యార్డులో ధరలు పతనం కాగా బహిరంగ మార్కెట్‌లో మాత్రం టమోటా ధరలు అకాశాన్నంటు తుండడంతో వినియోగదారులు బేంబేలెత్తుతు న్నారు. బహిరంగ మార్కెట్‌లో మొదటి రకం కిలో టమోటా రూ.50 పలుకుతుండడం గమనార్హం. మరికొన్ని చోట్ల ఈ ధర మరింత ఎక్కువగా తీసుకుంటున్నారు. ఈ ధరలవల్ల పంట పండించే రైతు తీవ్రంగా నష్టపోతుండగా వ్యాపారులు మాత్రం అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు బాట ధర కల్పించేలా చర్యలు తీసుకోవాల్సి కోరుతున్నారు.


# అమెరికాలో చేరేది లేదు

**• గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్**



**కోపెన్‌హాగెన్,జనవరి14:** అమెరికాలో స్వాధీనంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులపై గ్రీన్‌ల్యాండ్ స్పందించింది. తాము అమెరికాలో చేరబోమని, డెన్మార్క్ యూనియన్‌లోనే ఉంటామని గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ పేర్కొన్నారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని, తమ దేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు అమెరికా బెదిరింపులకు దిగుతోందని మండిపడ్డారు. అమెరికానా, డెన్మార్కా ఎంపిక చేసుకోమంటే.. తాము డెన్మార్క్‌నే ఎంపిక చేసుకుంటామని స్పష్టం చేశారు. వాస్తవానికి గ్రీన్‌ల్యాండ్ డెన్మార్క్‌లో భాగమని జెన్స్ ఫ్రెడరిక్ పేర్కొన్నారు. కోపెన్‌హాగన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డానిష్ ప్రధాని మెట్ ఫ్రెడరిక్‌సన్ కూడా ఈ సమావేశంలో పాల్గన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్క్ రూబియోలతో డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ విదేశాంగ మంత్రులు బుధవారం జరగనున్న ఉన్నత స్థాయి చర్చలకు ముందు ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. గ్రీన్‌ల్యాండ్‌పై బెదిరింపులను తగ్గించడం, దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించడం ఈ చర్చల లక్ష్యమని పేర్కొన్నారు. ట్రంప్ బెదిరింపులు ,ఆర్థిక ఒత్తిడి లేదా సైన్యాన్ని ప్రయోగించడం ద్వారా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ యత్నిస్తున్న సంగతి తెలిసిందే. జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ వ్యాఖ్యలపై ట్రంప్ మరింత బెదిరింపులకు దిగారు. తరువాత వారికి పెద్ద సమస్యను సృష్టించగలదని హెచ్చరించారు. అది వాళ్ల సమస్యఅని అన్నారు. వారి సమస్యతో తాను విభేదిస్తున్నానని అన్నారు.

# మోడీ సంక్రాంతి, మాఘబిహు శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ,జనవరి14:**ప్రధాని మోడీ ప్రజలకు మకర సంక్రాంతి, మాఘ బిహు మరియు పొంగల్ శు భాకాంక్షలు తెలిపారు. మకర సంక్రాంతి శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ.. భారతీయ సంస్కృతి -సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నువ్వులు, బెల్లం తీపితో నిండిన ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం,శ్రేయస్సు, విజయం నింపాలని కోరారు. సూర్యుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ప్రార్థించారు. అస్సాంతో పాటు ఈశాన్య రాష్ట్రాలు నేడు మాఘ బిహు పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పొంగల్ పర్వదినం సందర్భంగా తమిళనాడు ప్రజలకు కూడా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పండగ రైతులు, వారి కుటుంబాల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. ఈ పండగ మనల్ని పోషించే వారికి కృతజ్ఞతలు తెలియజేయడం, తద్వారా మన సమాజాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజలు ఆత్మవిశ్వాసం, ఆశావాదాన్ని కలిగివుండాలని పేర్కొన్నారు. ఈసంవత్సరం ప్రజలందరికీ శ్రేయస్సు, సానుకూలత మరియు మంచి ఆరోగ్యం కలిగి ఉండాలని తెలిపారు.

# మరోమారు రాజ్యసభకు నో



**• దిగ్విజయ్‌కు పార్టీ పరోక్ష సూచన**

**భోపాల్,జనవరి14:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మూడోసారి రాజ్యసభకు పోటీ చేయడం లేదని చెప్పారు. ఏప్రిల్ 2026లో ఆయన పదవీకాలం ముగియనున్నది. అయితే మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ శాఖ అధ్యక్షుడు ప్రదీప్ అహిర్‌వార్ నుంచి అభ్యర్థన రావడం వల్ల దిగ్విజయ్ తన రాజ్యసభ సీటును త్యాగం చేయబోతున్నట్లు తెలుస్తున్నది.షెడ్యూల్ కులాలకు చెందిన నేతను ఎగువ సభకు పంపాలని భావిస్తున్నట్లు ప్రదీప్ తెలిపారు. జనవరి 13వ తేదీన ప్రదీన్ ఓ లేఖ రాశారు. సామాజిక న్యాయం కోసం మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ సీటుపై ఓ దళితుడిని పంపాలని భావిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో ఎస్సీలు 17 శాతం ఉన్నట్లు తెలిపారు. రాజ్యసభను వదిలేది నా చేతుల్లో లేదని, కానీ తన రాజ్యసభ సీటును ఖాళీ చేస్తున్నానని దిగ్విజయ్ ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. 2014 నుంచి ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. మధ్యప్రదేశ్ సీఎంగా యాన రెండు సార్లు బాధ్యతలు నిర్వర్తించారు. 1993 నుంచి 2003 వరకు ఆయన సీఎంగా చేశారు. 2003లో ఓడి పోయిన తర్వాత రాజకీయాలకు దిగ్విజయ్ స్వస్తి పలికారు. పదేళ్ల తర్వాత ఆయన రాజ్యసభలోకి ఎంట్రీ ఇచ్చారు.

# మల్కాపేట గ్రామంలో సంక్రాంతి క్రికెట్ పోటీలు

**గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో క్రీడలు**

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి**



**కోనరావుపేట,జనవరి14:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మలకపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మల్కాపేట సర్పంచ్ కొనరావుపేట మండల సర్పంచుల పోరం అధ్యక్షులు బోయినీ దేవరాజు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా కోనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయిన దేవరాజు మాట్లాడుతూ క్రీడల వల్ల యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శారీరక మానసికంగా చురుకుగా ఉంటారని తెలిపారు. కొనారావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ యువకులు గంజాయి కి డ్రగ్స్ కి దూరంగా ఉండాలని ఎటువంటి చెడు వ్యసనాలకు అలవాటు కావద్దని, అలాగే మద్యానికి బానిస కావద్దని ఉద్యోగాలకు వెళ్లాలని సందర్భంగా ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి మలకపేట యువకులకు సూచించారు.

# తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

- **జిల్లా కలెక్టర్ మను చౌదరి**




**మేడ్చల్ మల్కాజిగిరి,జనవరి14**
తెలుగువారి సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీక అయిన 'మకర సంక్రాంతి' పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ మను చౌదరి జిల్లా ప్రజల ందరికీ హృద యపూర్వక శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో సిరిసంపదలను, సుఖసం తోషాలను నింపాలని ఆకాంక్షించారు. రైతు పండించిన పంట చేతికి వచ్చే ఈ పర్వదినం, పల్లెల్లో కొత్త వెల ుగులు తీసు కురావాలని కోరారు. సంప్రదాయ గౌరవం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను మన ఆచార వ్యవహారాలకు అనుగుణంగా, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. పండుగ ప్రయాణాల్లో జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని పర్యావరణహితమైన రంగులు, దారాలను (మాంజా నివారణ) ఉపయోగించాలని కోరారు. జిల్లాలోని రైతాంగం అంతా పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటూ అభివృద్ధి పథంలో సాగాలని ఆకాంక్షించారు."ఈ మకర సంక్రాంతి జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, ఆరోగ్యాన్ని నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని కలెక్టర్ తన సందేశంలో పేర్కొన్నారు.

# నల్గొండ జిల్లా ప్రజలకు భోగి, మకరసంక్రాంతి శుభాకాంక్షలు

- **ఎన్ హెచ్ ఆర్ సి. నల్గొండ జిల్లా అధ్యక్షులు నీలం వెంకట మధు**



**నల్గొండ,జనవరి14:** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నల్గొండ జిల్లా అధ్యక్షులు నీలం వెంకట మధు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భోగి పండుగ ప్రతి ఇంటా ఆనందం, ఆశ, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. పంటలు పండే ఈ శుభ సందర్భంలో రైతాంగానికి మంచి దిగుబడులు, వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి కలగాలని, రైతు కుటుంబాలు ఆర్థికంగా బలపడాలని కోరుకున్నారు. అలాగే యువత విద్య, ఉద్యోగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని, పిల్లలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భోగి పండుగ ద్వారా ప్రతి కుటుంబంలో శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భోగి పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరుతూ, మరోసారి నల్గొండ జిల్లా ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాము, ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు
## ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర ఉపాధ్యక్షులు మీదింటి శివవీర్ రెడ్డి



**నారాయణపేట,జనవరి14**
భోగి, మకర సంక్రాంతి,కనుమ పండుగ పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర ఉపాధ్యక్షులు మీదింటి శివవీర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో, సిరి సంపదలతో ప్రజల ందరూ ఆనందంగా, సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భోగి, సంక్రాంతి ప్రజల జీవితాల్లో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందో త్సాహాల నడుమ భోగి, సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. పిల్లలు, పెద్దలు గాలి పటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గౌని నాగేశ్వర్ రెడ్డి, ఎండి సమీ, నారాయణపేట జిల్లా అధ్యక్షురాలు మల్లెపల్లి సువర్ణరెడ్డి, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు బూర హరీష్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చారగొండ బాబు, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు సయ్యద్ పాష తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా ప్రజలకు భోగి, మకరసంక్రాంతి శుభాకాంక్షలు

- **ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు**



**ములుగు,జనవరి14** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భోగి పండుగ ప్రతి ఇంటా ఆనందం, ఆశ, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. పంటలు పండే ఈ శుభ సందర్భంలో రైతాంగానికి మంచి దిగుబడులు, వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి కలగాలని, రైతు కుటుంబాలు ఆర్థికంగా బలపడాలని కోరుకున్నారు. అలాగే యువత విద్య, ఉద్యోగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని, పిల్లలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భోగి పండుగ ద్వారా ప్రతి కుటుంబంలో శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. భోగి పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరుతూ, మరోసారి నల్గొండ జిల్లా ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రా ము, పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

- **ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య**



**భూపాలపల్లి,జనవరి14** భోగి, మకర సంక్రాంతి,కనుమ పండుగ పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో, సిరి సంపదలతో ప్రజలందరూ ఆనందంగా, సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భోగి, సంక్రాంతి ప్రజల జీవితాల్లో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సాహాల నడుమ భోగి, సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. పిల్లలు, పెద్దలు గాలి పటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ప్రచార కార్యదర్శి కోటగిరి సతీష్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు దుంద్ర కుమార్ యాదవ్, మంత్రి రాకేష్, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, రాజేందర్,ప్రచార కార్యదర్శి శీలపాక నరేష్, సంయుక్త కార్యదర్శి మెరుగు సురేష్ గౌడ్, ముక్తేశ్వర్, భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

- **ఎన్ హెచ్ ఆర్ సి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లపోతుల రమేష్ బాబు**



**అమరావతి,జనవరి14:** భోగి, మకర సంక్రాంతి,కనుమ పండుగ పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల ప్రజలకు జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లపోతుల రమేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో, సిరి సంపదలతో ప్రజలందరూ ఆనందంగా, సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భోగి, సంక్రాంతి ప్రజల జీవితాల్లో నూతన కాంతులు తీసుకురావాలని, ఆనందోత్సాహాల నడుమ భోగి, సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. పిల్లలు, పెద్దలు గాలి పటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు
## జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్



**మల్యాల/జగిత్యాల,జనవరి 14**
తెలుగు ప్రజల పెద్ద పండుగ అయిన మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ, రైతన్నలకు జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భోగి మంటలతో పీడలు తొలగిపోయి, ప్రజల జీవితాల్లో కొత్త వెలు గులు రావాలని ఆకాంక్షించారు. సంక్రాంతి లక్ష్మి ప్రతి ఇంటా సిరిసంపదలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు. పాడిపంటలతో తులతూగుతూ రైతులు ఆనందంగా ఉండాలని, ప్రజలంతా సుఖసం తోషాలతో, శాంతియుతంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తోటి వారి హక్కులను గౌరవించాలని, మానవతా విలువలతో మెలగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సంక్రాంతి నుంచి ఈ రాశులకు చాలా చాలా బాగుంది



కొత్త సంవత్సరం వచ్చేసింది. సంక్రాంతి పండగ కూడా జరుపుకున్నాం. వాస్తవానికి ఈ ఏడాదిని సూర్యడి సంవత్సరంగా భావిస్తారు. ఆయన ప్రభావం ఎంతగానో ఉంటుందని పండితులు చెబుతున్నారు. అనేక శుభ ఫలితాలు కలగను న్నాయి. ఆర్థికంగా కలిసిరానుంది. సూర్యుడి అనుగ్రహం వల్ల కొన్ని రాశులవారు అద్భుతమైన లాభాలు పొందబోతున్నారు. వారి వివరాలను తెలుసుకుందాం. సింహరాశిసమాజంలో గౌరవం పెరుగుతుంది. పేరు వస్తుంది. కెరీర్ పరంగా మంచి స్థాయికి చేరుకుంటారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారు, రాజకీయ రంగంలో ఉన్నవారికి మంచి అవకాశాలు వస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలి. అంతేకాకుండా సూర్యుడి అనుగ్రహంతో వీరు మంచి మంచి నిర్ణయాలు తీసుకొని విజయవంతమవుతారు. మకర రాశిఈ రాశివారికి అదనపు ఆదాయ వనరులు లభిస్తాయి. ఆదాయం పెరుగుతుంది. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలన్నీ తొలగిపోతాయి. సూర్యుడి ప్రభావంతో క్రమశిక్షణతోపాటు పట్టుదల కలిగి అద్భుత విజయాలు సాధిస్తారు. అంతేకాకుండా ఈ రాశివారికి మంచి అవకాశాలు తలుపు తడతాయి. వాటిని చక్కగా ఉపయోగించుకుంటే జీవితంలో మంచి స్థాయికి వెళతారని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు. చాలాకాలం నుంచి స్నేహంతో ఉన్నవారు వివాహ బంధంలోకి అడుగుపెడతారు. ప్రేమ జీవితంలో ఉన్నవారికి బాగుంటుంది. ఆర్థికంగా బలపడతారు. కుటుంబ జీవితంలో అనేక మార్పులు చోటుచే సుకుంటాయి. మేషరాశికెరీర్ పరంగా మంచి స్థాయికి చేరుకుం టారు. నాయకత్వ లక్షణాలున్న వారు మంచి పదవులను చేపడ తారు. అలాగే కొత్త కొత్త ప్రాజెక్టులు చేపట్టాలనుకుంటున్నవారికి ఇది మంచి సమయం. బాగా కలిసివస్తుంది. గతంలో వేరేవారి దగ్గర నిలిచిపోయిన డబ్బులు ఈ సమయంలో చేతికి అందుతాయి. సూర్యుడి అనుగ్రహంతో మేష రాశివారు ఈ ఏడాది మొత్తం మంచి లాభాలను పొందబోతున్నారు

# మాలవ్య మహాపురుష రాజయోగంతో వీరికి లక్ష్మీ కటాక్షం



వేద జ్యోతిష్య శాస్త్రంలో శుక్రుడికి ఒక ప్రముఖమైన స్థానం ఉంటుంది. సంపదలకు, విలాసాలకు, ప్రేమకు అధిపతి అయిన శుక్రుడు మార్చి నెలలో ఉన్నతమైన రాశి అయిన మీన రాశిలోకి సంచారం చేయబోతున్నాడు. ప్రతినెల ఒక రాశి నుంచి మరొక రాశిలోకి సంచారం చేసే శుక్రుడు మార్చి నెలలో చేసే సంచారం కొన్ని రాశుల వారికి శుభ ఫలితాలను ఇస్తుంది.

మార్చిలో మాలవ్య మహాపురుష రాజయోగంమార్చి నెలలో శుక్ర సంచారం కారణంగా మాలవ్య మహాపురుష రాజయోగం ఏర్పడుతుంది. ఈ రాజయోగం కొన్ని రాశుల వారికి అదృష్టాన్ని ఇస్తుంది. ఈ సమయంలో కొన్ని రాశుల వారికి లక్ష్మీ దేవి కటాక్షం లభిస్తుంది. మరి ఆ రాశులు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం. కర్కాటక రాశిమాలవ్య మహాపురుష రాజయోగం కారణంగా కర్కాటక రాశి జాతకులకు ప్రయోజనకరంగా ఉంటుంది. శుక్రుడు మీ సంచార చార్ట్ లో 9వ ఇంట్లోకి ప్రవేశించడం వల్ల మీ అదృష్టం పెరుగుతుంది. మతపరమైన కార్యకలాపాలపై మీకు ఆసక్తి పెరుగుతుంది. ఈ సమయంలో కర్కాటక రాశి జాతకులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. పెండింగ్లో ఉన్న పనులను పూర్తిచేస్తారు. పాత పెట్టుబడుల నుండి ప్రయోజనాలను పొందుతారు. కర్కాటకరాశి వారు విదేశాలకు వెళ్లే అవకాశం ఉంది.

మిధున రాశిమాలవ్య మహాపురుష రాజయోగం కారణంగా మిధున రాశి జాతకులకు కలిసి వస్తుంది ఈ రాజయోగం మిధున రాశి యొక్క కర్మ భాగంలో ఏర్పడడం వల్ల ఈ సమయంలో మీరు ఏ పని చేసినా వర్తక వ్యాపారాలు చేసిన పురోగతి కనిపిస్తుంది. ఉద్యోగాలు చేసే వారికి కెరీర్లో ఉన్నతి కనిపిస్తుంది. మిధున రాశి వారు కొత్త బాధ్యతలను చూస్తారు. వ్యాపారవేత్తలు గణనీయమైన ఆర్థిక లాభాలను చూస్తారు. కొత్త ఒప్పందాలను ఖరారు చేసుకుంటారు.

మీన రాశిమాలవ్య మహాపురుష రాజయోగం కారణంగా మీనరాశి వారికి అద్భుతమైన ఫలితాలు వస్తాయి. ఈ రాజయోగం మీ రాశిలో లగ్న గృహంలో జరుగుతుంది. దీని వల్ల మీన రాశి వారికి లబ్ది జరుగుతుంది . మీనరాశి వారి వ్యక్తిత్వం మెరుగుపడుతుంది. కుటుంబ జీవితం బాగుంటుంది. వైవాహిక జీవితం మధురంగా సాగుతుంది. అవివాహితులకు వివాహ యోగం ఉంది. సమాజంలో గౌరవ ప్రతిష్టలు లభిస్తాయి. భాగస్వామ్య వ్యాపారాలు ప్రయోజనాలను ఇస్తాయి.

ఈ సమాచారం జ్యోతిష్య నిపుణులు మరియు ఇంటర్నెట్ లో లభించిన సమాచారం ఆధారంగా రూపొందించబడింది. శీఅవఅఅంఖు దీనిని ధ్రువీకరించలేదు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## చెన్నూరు పట్టణం 12వ వార్డు వాసులకు కొత్త బోర్ పంపుసెట్ అందచేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల జిల్లా చెన్నూరు : జనవరి 14**
చెన్నూర్ పట్టణం లోని 12వ వర్డ్ లోనీ జగన్నాథ్ స్టేట్ లో గత రెండు రోజుగా బోర్ పంపు పూర్తిగా పాడవడంతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు అని విషయాన్ని 12 వా వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపల్లి మహేష్ తెలుసుకొని వెంటనే మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కి విషయం చూపడం తో వెంటనే స్పందించి చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ కి మరియు చెన్నూర్ పట్టణ అధ్యక్షులు చిన్న సూర్యనారాయణ తో మాట్లాడి వెంటనే కొత్త బోర్ పంపు సెట్ నీ కాలనీ ప్రజలకు ఇవ్వడం జరిగింది
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతర్ల నాగరాజు. బెల్లంకొండ జనార్దన్.ఎస్ కె అతిఫ్. మరియు కర్రు రాజు. మాసాని శ్రీనివాస్. కర్రు సంతోష్ కాలనీ ఆడపడుచులు పాల్గొని మంత్రి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరము వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**మాంచెరియల్ జిల్లా లోని చెన్నూర్ మండలం :** కేంద్రం లో జనవరి 16 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు, స్థలం ఎస్ ఎస్ ఆర్ ఎ సి ఫంక్షన్ హాల్, జగన్నాథ టెంపుల్ రోడ్డు దగ్గర చెన్నూర్.నిర్వహించబోయే రక్తదాన శిబిరాన్ని రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేన్నూరు పట్టణ సిఐ తెలిపారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ జాడి తిరుపతి , కార్యదర్శి సౌడం శ్రీనివాస్ కోశాధికారి నిమ్మల సాగర్ , బ్లడ్ డొనేషన్ క్యాంప్ చైర్పర్సన్ కప్స్ ప్రతాప్, సింగ్ బ్లడ్ డొనేషన్ క్యాంపు కో చైర్పర్సన్ బెల్లంపల్లి నాగరాజాగౌడ్, జక్కుల సత్యనారాయణ , బుద్ధారపు ప్రకాష్ బాబు, కొమ్మర నవీన్,రావుల మధుకర్ పాల్గొనరు.

## ఎల్లూరు గ్రామపంచాయతీలో విద్యుత్తు తీగలకు చింత చెట్టు కు అనుకోని ఉన్న కొమ్మలను తొలగింపు

- ఎల్లూరు సర్పంచ్ చప్పిడే రవీందర్



**కొమరం బీమ్ ఆసిఫాబాద్:జనవరి 14** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం పరిధిలోని ఎల్లూరు గ్రామపంచాయ తీలో పాలే సత్తన్న ఇంటి వద్ద,కరెంట్ పోల్ వద్ద తీగలకు చింతచెట్టు కొమ్మలు తగిలి ఉన్నందున తొలగించిన సర్పంచ్ చప్పిడే రవీందర్ సర్పంచ్ తో పాటు ఎల్లూరు గ్రామపంచాయతీ నాయకులు కుకిడే వెంకన్న, ఓడిల బాపు, అప్పాజీ,రవి తదితరులు పాల్గొన్నారు..

## కొమరం బీమ్ స్మారకగ్రామీణక్రీడాకారులకు ఏకరూప దుస్తులు పంపిణి...

- దత్త సాయి పర్టిలైజర్ యజమాని నాతని శివప్రసాద్



**కొమరం బీమ్ ఆసిఫాబాద్:జనవరి 14,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలంపరిధిలోని కుంటల మానేపల్లి గ్రామంలో జరుగుతున్న,ప్రతిష్టాత్మక కొమరం భీమ్ స్మారక గ్రామీణ క్రీడోత్స వాళ్లకు,దత్త సాయి ఫెర్టిలైజర్ యజమాని నాతాని శివప్రసాద్ కుంటల మానేపల్లి క్రీడాకారులకు ఏకరూప దుస్తులను అందించారు. వారు మాట్లాడుతూ రాబోయే కాలంలో ఇదే క్రీడా స్ఫూర్తిని కొనసాగిస్తూ క్రీడలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు జై హనుమాన్ యూత్, స్ఫూర్తి యూత్ సభ్యులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సంప్రదాయాల్లో ఆరోగ్య ప్రయోజనాలు బూర్జ భోగి వేడుకలో పాల్గొన్న డాక్టర్ జగన్ మోహన్



**పార్వతిపురం మన్యం జిల్లా. జనవరి 14.** :సీతానగరం,జనవరి14 : పూర్వీకుల కాలం నుండి ఆనవాయితీగా వస్తున్న పండుగ సంప్రదాయాల్లో ఆరోగ్య ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బూర్జ గ్రామంలో బుధవారం నిర్వహించిన భోగి వేడుకలో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు. చిన్నారులు భోగి పిడకలను మంటలో వేసి భక్తి శ్రద్ధలను చూపారు. చిన్నా, పెద్ద,యువత అంతా ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. పంటలు బాగా పండి ఇండ్లకు వచ్చే సమయమని,నూతనత్వానికి స్వాగతం పలికుతూ ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తుందన్నారు. భోగి మంటలు అంటే కేవలం నిప్పే పెట్టడం కాదని, ఇది గతాన్ని వదిలి భవిష్యత్తును సానుకూలంగా ఆహ్వానించడానికి ప్రతీక అని, పం డుగలు మానసిక,సామాజిక,శారీరక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని,ఒత్తిడి ఆందోళన నుండి విరామం లభించి, ప్రశాంతతను,సానుకూల దృక్పథన్ని అందిస్తాయన్నారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించి సామాజిక బంధాలను బలోపేతం చేసి మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. అలాగే సంప్రదాయ వంటకాలు ఆరోగ్యకరమని తెలిపారు. మన పం డుగ ఆచారాలను భావి తరాలకు అందివ్వడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# కుప్పంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే బి.ఆర్ దొరస్వామి నాయుడు 26వ వర్ధంతి



**కుప్పం : జనవరి 14,** :కుప్పం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, ప్రజా నేత బి.ఆర్. దొరస్వామి నాయుడు 26వ వర్ధంతిని ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుప్పం బస్ స్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బి.ఆర్.డి అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మాజీ రెస్కో ఉద్యోగులు, ప్రజలు మరియు దొరస్వామి నాయుడు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు మాట్లాడుతూ.. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని, ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అనేక కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. నిరాడంబర జీవితం గడుపుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.ప్రజా సేవే లక్ష్యంగా దొరస్వామి నాయుడు చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారని, ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేశారని తెలిపారు.వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అవసరమైన ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే కుప్పం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు దొరస్వామి నాయుడు ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన చేసిన సేవలను స్మరించుకోవడమే కాకుండా, వాటిని కార్యరూపంలో అమలు చేయడమే నిజమైన నివాళి అవుతుందని తెలిపారు.ఈ కార్య క్రమం ద్వారా దొరస్వామి నాయుడు సేవలను మరోసారి గుర్తు చేసుకుంటూ, ఆయన స్మృతికి ఘన నివాళులు అర్పించినట్లు పి కే ఎమ్ - యు డి ఎచైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు వివిధ పార్టీ నాయకులు,బి ఆర్ డి అభిమానులు పాల్గొన్నారు.

## కుంటలమానేపల్లి సలుగుపల్లి ప్రధానరహదారి పై బ్రిడ్జి ని డీ కొట్టిన,బైక్

- ఘోర రోడ్డు ప్రమాదం. స్పాట్ లో ఒకరు మృతి...ఆసుపత్రిలో ఒకరు మృతి
- కేసు నమోదు చెసి దర్యాప్తు జరుపుతున్న పోలీసులు





**కొమరం బీమ్ ఆసిఫాబాద్:జనవరి 14** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండల పరిధిలోని కుంటల మానేపల్లి -- సలు గుపల్లి రహదారిపై గల నులుకు ఒర్రె మీద ఉన్న బ్రిడ్జి మిద 2026జనవరి 14న ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.డోంగ్రే రాజయ్య (58 సం.), కులం ఎస్సీ మాల, వృత్తి కూలీ, నివాసం మొత్తం పేట గ్రామం, కౌటాల మండలం వారి రెండవ కుమారుడు డోంగ్రే రాజశేఖర్ (21 సం.) కు ఇటీవల కుంటల మానేపల్లి గ్రామానికి చెందిన బొరుకుట్ శంకర్ కుమార్తె వరలక్ష్మితో వివాహం నిశ్చయమైంది.
ఈరోజు అనగా 2026జనవరి 14 ఉదయం సుమారు 9 గంటల సమయంలో, రాజశేఖర్ తన మామ బొరుకుట్ శంకర్ (48 సం.) తో కలిసి చికెన్ కొనుగోలు నిమిత్తం కుంటల మానేపల్లి నుండి సలు గుపల్లికి టీఎస్ 20 బి 6501 నంబరు గల టీవీఎస్ ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వస్తుండగా, మార్గమధ్యలో కుంటల మానేపల్లి గ్రామ శివారులోని నులుగు ఒర్రె బ్రిడ్జి వద్ద వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వలన నియంత్రణ కోల్పోయి బ్రిడ్జిని ఢీకొని కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న డోంగ్రే రాజశేఖర్ సంఘటన స్థలంలోనే అక్కడికక్కడే మృతి చెందగా, వెనుక కూర్చున్న బొరుకుట్ శంకర్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు సమాచారం తో శంకర్‌ను,108 అంబులెన్స్ లో కాగజ్‌నగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు.
సమాచారం అందుకున్న మృతుడి కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని, రాజశేఖర్ మృతదేహాన్ని సిర్పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం బెజ్జూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదు చేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, చట్టప్రకారం దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# గార్ల,బయ్యారం నూతన సీఐ రవీందర్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన యాదవ సంఘం



**గార్ల :జనవరి 14** :గార్ల బయ్యారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ రవీందర్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ శాలవతో ఘనంగా సన్మానించిన తెలంగాణ యాదవ సంఘం జిల్లా, బయ్యారం మండల నాయకులు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా గోవర్ధన్ యాదవ్, బయ్యారం ఉప సర్పంచ్ ఏనుగుల ఉమ యాదవ్, బయ్యారం మండల కన్వీనర్ రేఖ యాకన్న యాదవ్ బయ్యారం యూత్ కన్వీనర్ జక్కుల సునీల్ యాదవ్ - యాదవ సంఘం జిల్లా నాయకులు రంజిత్ యాదవ్, యాదవ సంఘం బయ్యారం పట్టణ కన్వీనర్ సతీష్ యాదవ్, మానుకోట పట్టణ కన్వీనర్ జక్కుల వెంకట యాదవ్ యాకన్న,గణేష్, హరీష్, నాగేష్, నవీన్, సునీల్, యాకన్న,దీక్షిత్, అన్వేష్, ధనరాజ్ శ్రవణ్, శంకర్,ఉదయ్, భరత్. చరణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## మహబూనగర్ హన్వాడ మండల తిరుమలనాథ స్వామి జాతరకు డాక్టర్ కె రాజ్ కుమార్ రెడ్డి



**మహబూబ్ నగర్ జనవరి 14**
:మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం గొండ్యాల గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానంమేరకు తిరుమలనాథ స్వామి జాతర మహెూత్సవానికి డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి గారిని గ్రామస్తులు ఘన స్వా గతం పలికారు. స్వామి వారి ఆల యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు, మరియు గ్రామస్తులు ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమం లో గ్రామస్తులు మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అడ్డుమండ గ్రామంలో అభివృద్ధికి శ్రీకారం




**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు జనవరి 14 :**అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ తనూజ రాణి తమ స్వగ్రామ పంచాయతీ అయిన అడ్డుమండ గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ వీధి దీపాలు ,డ్రైనేజీలు, ప్రహరీ గోడ వంటి అభివృద్ధి పనులను పూర్తి చేసి, అధికారికంగా ప్రారంభించారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాల ద్వారా గ్రామానికి మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని, ప్రజలకు భద్ర తతో కూడిన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో చెట్టి వినయ్, సర్పంచ్ గుమ్మ శ్యామసుందరరావు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**నారాయణఖేడ్ జనవరి 14 :** పట్టణానికి చెందిన మొహమ్మద్ షాకిర్ విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన ఘటనలో, ఆయన కుటుంబానికి ముస్లిం యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ బాధ్యులు మాట్లాడుతూ, తండ్రి మరణానంతరం తల్లిని చూసుకుంటూ జీవనం సాగిస్తున్న మొహమ్మద్ షాకిర్ విద్యుత్ ఘాతంతో మృతి చెందడం వల్ల కుటుంబం పూర్తిగా ఆధారాన్ని కోల్పోయిందన్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన ఈ కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని పేరొ ్కన్నారు. మృతుని కుటుంబానికి ముస్లిం యాక్షన్ కమిటీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నారా యణఖేడ్ ముస్లిం యాక్షన్ కమిటీ అధ్యక్షులు మైనోద్దీన్ ఖురేషి, ఉపాధ్యక్షులు సయ్యద్ యునూస్, ప్రధాన కార్యదర్శి వహీద్ తహేర్, సహ కార్యదర్శి అబ్దుల్ సుబూర్‌తో పాటు సభ్యులు యూసుఫ్ ఖురేషి,
సయ్యద్ నుమాన్, అజీమ్, గౌస్ చిస్తీ, షరీఫ్ ఖురేషి, మజర్ ఉద్దీన్
తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి అన్నారం లో ఘనంగా భోగి సంబరాలు



**ఎల్బీనగర్ జనవరి**
గడ్డి అన్నారం డివిజన్ వివేకానంద నగర్ బస్ స్టాప్ వద్ద మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో భోగి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌరవ ఎల్బీనగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, భోగి మంటలు వెలిగించారు. అనంతరం వారు కళాకారులతో కలిసి సందడి చేస్తూ, ప్రజలందరినీ పేరుపేరునా పలకరించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ వేడుకలో వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily




Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861